


2వ పేజీలో...

## లబ్ధిదారుల ఎంపికను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 16, జనవరి 2025 16 పేజీలు




2వ పేజీలో...

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది... ఈ ప్రమాదంలో దాదాపు ఎనిమిది వందల నుంచి వెయ్యి బస్తాలకు పైగా పత్తి అగ్నికి ఆహుతి అయినట్లు వ్యాపార వర్గాలు తెలిపాయి. కాగా మార్కెట్ అధికారులు మాత్రం 150 బస్తాలకు పైగా పూర్తిగా కాలిపోయాయని ,మరికొన్ని బస్తాలు డామేజ్ అయినట్లు పేర్కొన్నారు.. నష్టం జరిగిన అంశంలో ఇటు పత్తి స్టాకు పెట్టుకున్న వ్యాపారులు ఎనిమిది వందల నుంచి వెయ్యి బస్తాలకు పైగా కాలిపోయాయి అని వివరించగా, అధికారుల అంచనా మరో విధంగా ఉంది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ సహకార గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో.. భారీ

# అగ్ని ప్రమాదం

- రూ. 35 నుంచి 40 లక్షల వరకు నష్టం..!
- అగ్నికి ఆహుతైన 800 నుంచి 1000 బస్తాలకు పైగా పత్తి..!
- సత్వర చర్యలకు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన మార్కెట్ అధికారులు



ఖమ్మం వ్యవసాయ పత్తి యార్డులో బుధవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో మణికంఠ ట్రేడర్స్, శ్రీరామ ట్రేడర్స్ లకు చెందిన పత్తి బస్తాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సాయంత్రం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం సంభవించినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మణికంఠ ట్రేడర్స్ యజమాని పాండు కు సంబంధించి 850 బస్తాలు, శ్రీరామ ట్రేడర్స్ కు చెందిన యజమాని శ్రీరామ శ్రీనుకు సంబంధించిన 510 బస్తాలు పత్తి గతవారం కొనుగోలు చేసి మార్కెట్లో నెట్ వేసి ఉంచారు.



16వ పేజీలో...

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి
- 4 కొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

## సర్వే ప్రక్రియ..

# పారదర్శకంగా పూర్తి చేయాలి

ఖమ్మం, జనవరి 15, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.



## మాయదారి

# మాంజా..!

*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

చైనా మాంజానా.. మజాకానా... అంటూ అందరినీ హడలెత్తిస్తోంది... పతంగుల సరదా ప్రాణాల మీదకు తీసుకొస్తోంది... గాలిపటాలు ఎగురవేసే

- గాయాల పాలవుతున్న వాహనదారులు
- ఎన్ని సంఘటనలు జరిగినా అధికారుల తీరు మారదా.?

16 లో..





5వ పేజీలో...

## డయాలసిస్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఇద్దరు వ్యాపారుల వి కలిపి 1300 బస్తాలు పత్తి మార్కెట్లో స్టాకు ఉండగా ఆ పత్తిలాటుకు మంటలు అంటుకొని పెద్ద ఎత్తున అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. సమాచారం తెలుసుకున్న త్రీ టౌన్ పోలీసులు అక్కడికి తక్షణమే చేరుకున్నారు అదేవిధంగా రెండు అగ్నిమాపక వాహనాలు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేశారు. అంతకుముందే మార్కెట్లో పనిచేసే మార్కెట్ సూపర్వైజర్లు పాషా , ప్రసాద్ తదితర సిబ్బంది అక్కడికి చేరుకొని చుట్టుపట్టు ఉన్నటువంటి హమాలీలు ప్రజలు దాదాపు 200 బస్తాలకు పైగా మంటలనుంచి గుంజి బయట వేసినట్టు శ్రీరామ ట్రేడర్స్ యజమాని శ్రీరామ శ్రీను ప్రభాతవార్తకు వివరించారు. మార్కెట్ గ్రేడ్ 2 గ్రేడ్ అధికారి మార్కెట్ అధికారి ఆంజనేయులు, తర సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం 150 బస్తాలకు పైగా పత్తి పూర్తిగా కాలిపోయిందని మరికొన్ని బస్తాలు అయ్యాయి. ..... అధికారుల లెక్క కరెక్ట్ కాదు వ్యాపారులు.... అగ్నిప్రమాదంలో కాలిపోయిన పత్తి బస్తాల విషయంలో అధికారులు చెబుతున్న అంచనా సంఖ్య కరెక్టు కాదని కాలిపోయిన పత్తికి ఓనర్లు అయిన వ్యాపారులు తెలిపారు. మణికంఠ ట్రేడర్స్ ,శ్రీరామ ట్రేడర్స్ ఇద్దరివి కలిపి 1300 బస్తాలు అక్కడ లాట్ పెట్టినట్టు వారు తెలిపారు . అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత ఆ మంటల్లో నుంచి సురక్షితంగా మార్కెట్ సూపర్వైజర్లు హమాలీలు చుట్టుపక్కల ప్రజలు కలిసి దాదాపు 200 బస్తాలు మాత్రమే బయటికి తీయగలిగారని బయటికి తీసిన బస్తాలన్నిటినీ లెక్క వేస్తే అంచనా పై స్పష్టత వస్తుందని వారు ప్రభాతవార్తకు తెలిపారు. దాదాపు 1000 బస్తాలకు పైగా నష్టం వాటిలిందని వారు పేర్కొంటున్నారు. ..... రూ. 35 నుంచి 40 లక్షల నష్టం వాటిల్లింది.... మంటల్లో కాలిపోయిన పత్తి విలువ దాదాపు 35 నుంచి 45 లక్షల రూపాయల మధ్య ఉంటుందని శ్రీరాము శ్రీనివాస్ తెలిపారు. కాలిపోయిన పత్తి లో మణికంఠ ట్రేడర్స్ పాండు కు చెందినదే అత్యధికమని ఆయన తెలిపారు. ..... మార్కెట్ ఇన్సూరెన్స్ వస్తుందా...! సహజంగానే వ్యవసాయం మార్కెట్లో ఉన్న వ్యాపారులకు సంబంధించిన స్టాకు కాని, రైతులకు సంబంధించిన స్టాకు గాని ప్రమాదం జరిగి పంట నష్టం జరిగినప్పుడు మార్కెట్ ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం పొందవచ్చు.

ప్రస్తుతం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పత్తి ట్రేడర్స్ కొనుగోలు చేసి సంక్రాంతి పండుగ సందర్భంగా వరుసగా సెలవులు ఉండటంతో వేరే మార్కెట్‌కు ఇక్కడ నుండి ఎగుమతి చేసుకునే అవకాశం లేక ఇక్కడ పెట్టుకున్నందున ఈ మొత్తం నష్ట నష్టానికి మార్కెట్ ఇన్సూరెన్స్ ద్వారా క్లీన్ అవుతుందని వ్యాపారులు అంటున్నారు కాకపోతే కాలిపోయిన పత్తి నూరు శాతం విలువను క్లైమ్ చేస్తారో లేదో కానీ మొత్తం మీద ఇన్సూరెన్స్ వస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

గత సంవత్సరం ఇంతకంటే పెద్ద ప్రమాదం జరిగి దాదాపు 1000 బస్తాల వరకు పత్తి దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ పత్తికి సంబంధించి మార్కెట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద కనుమ పండుగ రోజు అందరూ సంతోషంగా సంబరాల్లో ఉన్న సందర్భంలో మార్కెట్లో అంటుకున్న మంటలు ఆ ప్రాంతంలో కలకలం రేపాయి.

# వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్, జనవరి15, ప్రభాతవార్త:**



జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం కల్పించిన మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు నిత్యం హాస్టల్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ఆహారం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతినిత్యం విద్యార్థిని విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి యొక్క మానసిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతిగృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల మరామత్తులు చేయాలని, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పొ, వీరబ్రహ్మచారి, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఈవో రవీందర్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ



**ములుగు, జనవరి 15, ప్రభాతవార్త:**

అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 202324 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**16 నుండి 20 వరకు గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి**

**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు**

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**

**నెంబర్ 1800 425 7109 ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

# పీఎం కుసుము పథకానికి దరఖాస్తులు ఆహ్వానం..



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :**

ములుగు జిల్లా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పోడు భూముల హక్కు పత్రములు కలిగి ఉన్న గిరిజన రైతులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో పీఎం కుసుము ( ప్రధాన్ మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష పవం ఉతన్ మహాభియాన్) పథకం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయుటకు ఉత్సాహము కలిగిన గిరిజన రైతుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని ఐటీడీఏ పిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో లబ్ధి పొందగోరు గిరిజన రైతులు ప్రతి సబ్‌స్టేషన్ (ఉప విద్యుత్ కేంద్రము) నుండి 5 కిలో మీటర్ పరిధిలో గల గిరిజన రైతులకు ఈ అవకాశము కలదు. ఉత్సాహము గల రైతులు తేది: 19/01/ 2025 లోగ ప్రాజెక్ట్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖా ఏటూరునాగారం కార్యాలయమంద తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. తద్వారా గిరిజన రైతులు, తమ భూములను స్వయం సహాయక సంఘంల ద్వారా లీజు కౌలు పొందే అవకాశము కలదు. ఇతర వివరముల కొరకు ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్ 9493771102 ను సంప్రదించగలరని తెలిపారు.

# జిల్లాలో ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

**జనగామ టౌన్, ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల ప్రజలు మకర సంక్రాంతి పర్వదినాన్ని వైభవోపేతంగా జరుపున్నారు. పాఠశాలలకు సెలవులు రావడంతో యువతతో పాటు పెద్దలు, కుటుంబ సమేతంగా వేడుకల్లో భాగంగా చిన్నారులతో పతంగుల పండుగలను జరుపుకున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో వార్డులవారిగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అలాగే పలు ఆలయాల్లో హిందు సాంప్రదాయ ప్రకారం గోమాత పూజలను ఘనంగా జరిపించారు. ఈమేరకు అధికారులు, పోలీసులు సైతం ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను అందించారు. జఫర్‌గడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో మకరసంక్రాంతి వేడుకలను ప్రజలు అంగరంగవైభవంగా కన్నుల పండువగా జరుపుకున్నారు. మొదటగా శివసత్తులు గజ్జల సప్పుడుతో ప్రతీసంవత్సరం ఆనవాయితీగా గ్రామం తిరుగుతూ ఆంజనేయస్వామి గుడివద్ద కొబ్బరికాయ కొట్టి అయినవోలు తీర్థానికి బయలుదేరారు. కార్యక్రమంలో మండల, గ్రామప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మకర సంక్రాంతి పండుగ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక సిరిపురం గార్డెన్‌లో పంచవటి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల క్షేమం కోరుతూ శివపార్వతుల కళ్యాణం, సీతారామచంద్రుల, రుక్మిణి కృష్ణుల, తులసీ, గోదా రంగనాథుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నువ్వులు, బియ్యం, చక్కెర, పసుపు, కుంకుమ లతో నోమునోచి దేవతలకు సమర్పించన అనంతరం వాటిని అందరు పంచుకున్నారు. ఈవిధంగా ఆర్యవైశ్యులందరూ కుటుంబ సమేతంగా ప్రతిఏటా అందరి క్షేమం కోరుతూ పంచవటి కళ్యాణం నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.



# 18న జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్ష

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**జనగామ టౌన్, జనవరి 15 ప్రభాతవార్త :**



2025-26 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 80మంది విద్యార్థుల ప్రవేశాలకు జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్షను ఈనెల 18న ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని వెల్లడించారు.

## అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నగల ఊరేగింపు



వైరా, జనవరి15,ప్రభాతవార్త:

వైరా శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా అంగరంగ వైభవంగా శ్రీఅయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు, నగల ఊరేగింపు, పుష్పాభిషేకం, కర్పూర జ్యోతి దర్శనం, భజన, పడిపూజ నిర్వహించారు. వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీఅయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నగల ఊరేగింపు కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్, ఆలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్‌రావు, పెనుగొండ ఉపేందర్‌రావు, గజ్జల కృష్ణమూర్తి, యంద్రపూడి శివశంకర్, నూకల అన్నపూర్ణ, కొప్పురావూరి ఝాన్సి, రంగా వాసవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా కనుమ పండుగ





వైరా, జనవరి15,ప్రభాతవార్త:

వైరా మండలవ్యాప్తంగా మూడు రోజులు సంక్రాంతి పండుగను మహిళలు పిల్లలు, పెద్దలు, బంధుమిత్రులతో కొత్త అల్లుళ్ళతో ఉత్సాహంగా ఉల్లాసంగా బోగి సంక్రాంతి కనుమను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆత్మీయ అనుబంధాల పల్లెలో గిళ్ళలో నిజమైన సంక్రాంతి పండుగ కనుమ పండుగ నాడు కాను వచ్చింది. పూజారి చెప్పిన ప్రకారం కనుమనాడు కాకి కూడా మునుగుతుంది. కనుమనాడు కాకి కూడా ప్రయాణం చేయదని పెద్దలు చెబుతారు. తెలుగువారు కనుమనాడు పితృదేవతలను ప్రతీకరంగా గారెలు వండుతారు. వివిధ రకాలుగా మాంసాన్ని వండుకుంటారు. పశువులను పూజిస్తారు. రైతుతో పాటు ఆరుగాల శ్రమించే బసవన్నలకు అలంకరణతో ప్రత్యేక పూజలు జరిపారు. మానవ మనకొడుకు సహకరించి పశుపక్షాదులకు కృతజ్ఞతలు చెల్లించుకునే ముహత్తరపర్వం కనుమ పండుగని తెలుగు వారి నమ్మకం తెలుగు వారం సంక్రాంతి మూడు రోజులు పండుగ బోగి మకర సంక్రాంతి తర్వాత మూడో రోజు కనుమ పండుగ పల్లెల్లో ఆనందోత్సవాలు మధ్య కనుమ పండుగ జరుపుకోవడం పశువుల పండుగ కనుమ రోజు ఎటువంటి ఆర్భాటాలు పూజా కార్యక్రమాలు ముగించుకొని పశువులు అలంకరణకు సిద్ధమవుతారు. పశువులను శుభ్రంగా కడుగుతారు. వాటికి ముఖాలకు కొమ్ములకు తోకలకు గిట్టలకు పసుపు పూసి కుంకుమ బొట్లు పెడతారు ధరింపచేస్తారు. పశువులు కొట్టాల ముందు పోయి ఏర్పాటు చేస్తారు. పొంగలితో పాటు అన్నం కూరలు వండుతారు. ఆ పొంగలిని దేవుళ్ళకు నైవేద్యం పెట్టిన తర్వాత పశువులకు తినిపిస్తారు. సంక్రాంతి పండుగలు చివరి రోజున జరుపుకునే కనుమ కర్షకుల పండుగని పాడిపంటలు సంపదను లక్ష్మీ స్వరూపంగా అర్పించే రోజు కనుమని ప్రకృతి స్వరూపిణి అయిన అమనమ ఆరాధన విశేషమే ఈ కనుమ రోజున తెలిపారు. కనుమ రోజున ముత్తైదులను తమ ఇంటికి ఆహ్వానించి పసుపు కుంకుమలు నువ్వులు పిండి మొదలైనవి ఇచ్చి సువాసి పూజలు నిర్వహించారు. ఏడాదంతా పాడి పంటలకు తోడ్పడిన పశువులకు కృతజ్ఞతలు చెప్పడానికి జరుపుకునేది కనుమ పండుగని వివరించారు. పిల్లలు, యువత పతంగులను ఎగరేశారు. కోడిపందాలతో సందడి నెలకొంది. పండుగ అంటేనే మంచికి మర్యాదలకు పెట్టింది పేరు అందునా సంక్రాంతి పెద్ద పండుగ కొత్త అల్లుళ్ళకు మర్యాదలు చేసి ఆనందింపజేశారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లైఫ్‌స్టైల్ అధినేత తడికమళ్ళ దుర్గారావు దంపతుల కొత్త అల్లుడైన నంబూరి భరత్‌సాయికి 365 రకాల పిండి వంటలతో అల్లుడికి కూతురికి మర్యాదలు చేశారు.



## గ్రామ సభలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక

కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు లబ్దిదారులు ఎంపిక చేసేందుకు ఈ నెల 17న ఉదయం 8గంటలకు పింజరమడుగు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ బుధవారం తెలిపారు. పీసా చట్టానికి అనుగుణంగా గ్రామ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉన్న ఎడల గ్రామ సభలో తెలియజేయాలని ఆయన ప్రజలు కోరారు. అదే విధంగా ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికకు ఈ నెల 18న ఉదయం 8గంటలకు ముచ్చర్ల పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉంటే సభలో తెలియజేయాలని ఆయన కోరారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, జనవరి 15, ప్రభాతవార్త:



గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఎర్రుపాలెం గురుకుల పాఠశాల ఎదురుగా ఆర్అండ్‌బీ రహదారి పక్కన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మద్యంమత్తులో అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం 108వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి వయస్సు సుమారు 40సంవత్సరాలు. ఎరుపు రంగు, 5.5.అడుగులు, బ్లూరంగు జీన్స్, నలుపురంగు టీషర్టు ధరించి ఉన్నాడు. ఇతడిని గుర్తించిన వారు 8712659164, 87212658165లలో సమాచారం అందించాలని సూచించారు.

## బుకింగ్ క్లర్క్ మృతిపై కేసు నమోదు

ఎర్రుపాలెం, జనవరి 15, ప్రభాతవార్త:



ఎర్రుపాలెంలో రైల్వే బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తున్న గంతాల అప్పారావు(32) మంగళవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ ఎస్ఐ భాస్కర్‌రావు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పలువురు అప్పులు తీర్చలేదంటూ గ్రామంలో అప్పారావుపై ప్రచారం చేస్తున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసరెడ్డి వద్ద తీసుకున్న ఆ అప్పు తీర్చగా గ్రామంలో అప్పారావుపై యరమల శ్రీనివాసరెడ్డి, యరమల జనార్ధన్‌లు చేసిన ప్రచారాన్ని తట్టుకోలేక ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌లో అప్పారావు పురుగులమందు తాగాడు. గమనించిన స్థానికులు ఖమ్మం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. కాగా అప్పారావు భార్య అశ్విని ఫిర్యాదు మేరకు జీఆర్పీ ఎస్ఐ భాస్కర్‌రావు అప్పారావు మృతికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

వైరా, జనవరి15,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయిబాబా మందిరంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ జన్మదిన వేడుకలను సభ్యుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వైరా లయన్స్‌క్లబ్ మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజ జన్మదిన పురస్కరించుకొని ఆమె సహకారంతో మిట్టపల్లి లక్ష్మీ అనే మహిళలకు కుట్టుమిషన్‌ను అందించారు. మధ్యాహ్నం 12 గంటలకు వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధుల ఆశ్రమంలో కొణతాలపల్లి సుజిత్ మామ అయిన కీర్తిశేషులు బొజ్జ మురళీకృష్ణ జయంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా మందిరంలో జరిగిన ఇరువురి పుట్టినరోజు వేడుకలకు లయన్స్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లి రోజులు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించాలని, తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. సంపాదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, ఐదో వారునడ కౌన్సిలర్ మాదినేని సునీత, కె.సరిత, పి.శ్రావణి, పి.జిజేష, విష్ణువర్ధన్‌రావు, కొల్లా రాంబాబు, కొణతాలపల్లి సుజిత్,మౌనిక, సజిత, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైలు నుండి జారిపడి వ్యక్తి దుర్మరణం

మధిర జనవరి 15 ప్రభాతవార్త



గుర్తుతెలియని వికలాంగుడైన వృద్ధుడు రైలులో ప్రయాణిస్తూ జారిపడి తీవ్ర గాయాలతో మృతి చెందిన సంఘటన బుధవారం మధిర జిఆర్పి రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. మధిర మోటమర్రి రైల్వే స్టేషన్లో మధ్య జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి అందిన సమాచారంతో సంఘటన స్థలము చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఆర్కే ఫౌండేషన్ బాధ్యుడు రామకృష్ణ సహకారంతో ప్రభుత్వ మార్చురీకి తరలించినట్లు రైల్వే హెచ్ సి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. జి ఆర్ పి స్టేషన్ ఖమ్మం శీ। భాస్కర్ రావు కేసు రిజిస్టర్ చేయగా మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై



కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి.సాయికుమార్‌బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖాళీ స్థలాలలో ఇల్లు నిర్మాణం చేయిస్తామని, మహిళలకు రూ.2,500లు ఇస్తామని, భూమి లేని ప్రతి కుటుంబానికి రూ.12వేలు ఇస్తామని చెప్పి మాట మారుస్తున్నారని, ఇప్పటివరకు 13నెలు పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదని, కొత్త పెన్షన్ కూడా లేదన్నారు. రూ.2వేలు ఉపాధి కార్మికులకు, 200ల రోజులు పని దినాలు కల్పించాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని, నిరుపేదలకు తక్షణమే రూ.12వేలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ కొత్త ఫించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ ప్రాంత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, నాయకులు బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో కోలాహలంగా సంక్రాంతి

కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా సంబురాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటి ముందు రంగురంగులతో రంగవల్లులు వేశారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు బానోత్ మత్రునాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ గోపినాయక్, యువజనలు, గిరిజనులు, మహిళలు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.




# ట్రాక్టర్ పోటీలు డ్రైవర్ల సామర్ధ్యాన్ని పెంచుతాయి

## డ్రైవర్లకు బహుమతులు

## అందించిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్ జనవరి 15,ప్రభాతవార్త:*

ట్రాక్టర్ నడిపే డ్రైవర్ల సామర్ధ్యాన్ని, వారి నైపుణ్యతను వెలికి తీసేందుకు ఈ ట్రాక్టర్ పోటీలు దోహదపడతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా మోరంపల్లి బంజర గ్రామంలో రైతులు ట్రాక్టర్ ట్రాలీని రివర్స్ నడిపే పోటీలను మంగళవారం నిర్వహించారు .నిర్వాకులు పోటీలలో డ్రైవర్లకు పెట్టినటువంటి నిబంధనలకు అనుగుణంగా సుమారు 50 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. సుమారు 320 అడుగులు 8 అడుగుల వెడల్పు గీతల మధ్య ఎలాంటి గీతను తాకకుండా ట్రాక్టర్ ట్రాలీని రివర్స్లో రెండు నిమిషాల కాల వ్యవధిలోని సుమారు 11మంది డ్రైవర్లు చేరుకున్నారు. అందులో 52 సెకండ్లలో మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన జింకల సుందరరామిరెడ్డి చేరుకొని మొదటి బహుమతిని కైవసం చేసుకోగా. బుడ్డగూడెం గ్రామానికి చెందిన బొర్రా శ్రావణ్ కుమార్ 56 సెకండ్లలో చేరుకొని రెండవ బహుమతిని అందుకున్నారు .ఒక నిమిషం ఐదు సెకండ్లలో మద్రికుంట గ్రామానికి చెందిన మడకం రాజు చేరుకొని మూడవ బహుమతిని గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10016/ ను ధనసరి శ్రీను, నలిని దంపతులు ప్రకటించగా, ద్వితీయ బహుమతి 5016/ ను బత్తుల రామకొండ రెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డిలు ప్రకటించారు. తృతీయ బహుమతి 3016/ నీ సోము ఆదిరెడ్డి ప్రకటించారు. గెలుపొందిన డ్రైవర్లకు నిర్వాహకులు అందించిన సీల్డ్ కప్పులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, ఇలాంటి పోటీలలో సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. స్నేహపూర్వకంగా పోటీ పడాలని ఓడిన వారు తిరిగి గెలవడానికి ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఇలాంటి



చక్కటి మంచి ఆలోచనతో బంజర వేదికగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మంచి ఆలోచనలతో ముందు అడుగు వేసిన సోము ఆదిరెడ్డిని ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో మొరంపల్లి బంజర గ్రామంలో నిర్వహించిన ఈ పోటీలు పలు గ్రామాలలో జరగాలని ఆకాంక్షించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రకటించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, భూక్యా ఆనంద్, గ్రామ పెద్దలు సా రెడ్డి దామోదర్ రెడ్డి, రెండ పుల్లారెడ్డి, జింకల కృష్ణారెడ్డి, కైపు ఎగిరెడ్డి, నగులూరి వీరారెడ్డి, నిర్వాహకులు మూల వెంకటరామిరెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి ,యారం నాగిరెడ్డి, బిజ్జ వెంకటరామిరెడ్డి, మూల నాగిరెడ్డి,గాద నర్సి రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, బొబ్బల వెంకటరామిరెడ్డి, మేడం సంజీవరెడ్డి, డాక్టర్ డ్రైవర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చర్ల మండలం నూతన అధ్యక్షులుగా నూపా రమేష్

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలం బీజేపీ నూతన అధ్యక్షులుగా నూపా రమేష్ ను బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నూపా రమేష్ మాట్లాడుతూ ... పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యత ను మరియు పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తూ నా కార్యవర్గంని బలపర్చి ముందుకు తీసుకు వెళ్తానని, పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు, నాకు సహాయ సహకారాలు అందించిన నా కార్యకర్తలకు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

## నీలి ప్రకాష్‌కు ఘనసన్మానం

*చర్ల, ప్రభాతవార్త :*



మీకోసం మేమున్నాం టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కు గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ పురస్కారం వచ్చిన సంధర్బంగా బుధవారం చర్ల మండలంలోని లింగాపురం గ్రామ యూత్ అసోసియేషన్ వారంతా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యవర్గ సభ్యుడు దొడ్డి తాతారావు మాట్లాడుతూ .. గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజల అండదండలతో సంస్థ తరఫున సుమారు 950 సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, పేదవారి కష్టాల్లో మేమున్నామంటూ భరోసా ఇవ్వడంలో 100 సఫలీకృతం అయ్యామని తెలిపారు... ఈ కార్యక్రమంలో కొంబత్తిని నర్సింహారావు, కొంబత్తిని రాంబాబు, కొంబత్తిని శాంతమూర్తి, తడికల బుల్లబ్బాయ్, అంబోజి సతీష్, పాముల సాంభశివరావు కుక్కడపు సాయి ప్రశాంత్, గోరంట్ల వెంకన్న, గాదంశెట్టి కిషోర్ కుమార్, పంజా రాజు, దొడ్డి తాతారావు, మైపా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల మాసకళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచల క్షేత్రానికి అనుబంధ ఆలయం అయిన పర్ణశాల దేవస్థానం నందు మంగళవారం పునర్వసు నక్షత్రం సందర్బంగా స్వామివారికి మాస కల్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామివారికి విశేష తిరుమంజనం నిర్వహించి, సాంప్రదాయానుసారంగా అన్ని వైదిక కార్యక్రమాలను అర్చక సిబ్బంది ఆచరించి స్వామివారికి కల్యాణం నిర్వహించారు. కల్యాణ మహోత్సవమును భక్తులు అధిక సంఖ్యలో తిలకించి స్వామివారి తీర్థ ప్రసాధములు స్వీకరించి వారి ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు చక్కెరపొంగలి ప్రసాధమును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు సాయిబాబా, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, శేషం కిరణ్ కుమారాచార్యులు, ముఖ్య అర్చక, ప్రతాపురం భార్గవాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పర్ణశాల దేవాలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పర్ణశాల దేవస్థానం నందు బుధవారం శ్రీ వైకుంఠ ఏకాదశీ అధ్యయనోత్సవములు దిగ్విజయంగా పరిసమాప్తి అయ్యాయి. 31 డిసెంబరు నుంచి అంగరంగ వైభవంగా మొదలైన అధ్యయనోత్సవాలలో భాగంగా స్వామివారికి వివిధ అలంకార మహోత్సవములు, తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం అంగరంగ వైభవంగా నిర్వహించి, గోదాకల్యాణం, నమ్మాళ్వార్ పరమపదోత్సవం, రథోత్సవం లను ఘనంగా సాగాయి. బుధవారం తిరువీధి సేవతో ఉత్సవాలు పూర్తి అయ్యాయి. అన్ని ఉత్సవాల యందు భక్తులు అధిక సంఖ్యలోనే పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించారు.

## ఇంటింటి సర్వేపై పలు శాఖల అధికారుల సమీక్షా సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, మరియూ ఇందిరమ్మ ఇండ్లు సర్వే కొరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీవో,ఎంఏవో, గిర్ధావర్‌లు, ఏఈవోలు, పంచాయతీ సెక్రెటరీలతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో పలు విషయాలు గురించి చర్చించి గురువారం నుండి జరిగే సర్వే ప్రణాళిక తయారు చేసి సర్వే టీంలకు మెటీరియల్ అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ ఏవో నవీన్ కుమార్ ఈజీఎస్ ఏపిఓ సుకన్య ,గిరిదావర్లు కల్లూరి వెంకటేశ్వరరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితుడికి వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామ పంచాయతీ పరిధిలోని డి.కొత్తగూడెం గ్రామంలో కారం చెంచయ్య ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న సుమారు 50 క్వింటాల పత్తి 15 బస్తాలు ఒడ్లు పూర్తిగా కాలిపోయాయి. ఇంట్లో ఉన్న వస్తువులు కూడా పూర్తిగా దగ్ధమై కారం చెంచయ్య కుటుంబానికి పివీ చారిటబుల్ ట్రస్టు పివీ కృష్ణారావు సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీలు ద్వారా షార్ట్ సర్క్యూట్ అయిన కారం చెంచయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. చెంచయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, అత్తోటి ప్రేమ్, దాట్లరాజు, సుబ్బారావుపేట మాజీ సర్పంచ్ వర్స చిన్నారావు, కారం బజారు కొమరం గజేందర్ పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రమాదల నివారణకు అవగాహణ

### ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:*

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

# డయాలసిస్ యూనిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, జనవరి 15 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అదనంగా కేటాయించబడిన డయాలసిస్ యూనిట్లను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని







పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రతి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్ వార్డులో ఎక్రే యంత్రం పనిచేయకపోవటానికి గమనించి దీనిని ఎందుకు వాడటం లేదు అని సిబ్బందిని ప్రశ్నించారు, అది పాడైందని సిబ్బంది చెప్పగా కొత్త ఎక్రే యంత్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో ఎంతమంది డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది అందుబాటులో ఉన్నారు అని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో చేపడుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ పనులను త్వరితగతిని పూర్తి చేసి డయాలసిస్ యూనిట్లు ప్రజల అవసరానికి ఉపయోగపడేలా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యాజువాలిటీ వార్డును మరొక చోటికి షిఫ్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. సివేస్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

### - టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

*కొత్తగూడెం, జనవరి 15 - ప్రభాతవార్త:*



ఈ నెల 26వ తేదీ నుంచి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించడం జరిగింది అని. సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కూడా రేషన్ కార్డులు షరతులు లేకుండా రేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులగణనలో నమోదు చేసిన ఆధారాల ప్రకారం దరఖాస్తున్నా వారి అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఎలాంటి నిబంధనలు లేకుండా సింగరేణిలో పనిచేసి రిటైర్డ్ అయిన వారికి కూడా ఎలాంటి కండీషన్లు పెట్టకుండా ఇవ్వాలని, అంతేకాకుండా డీఎల్ కార్మికులకు ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వాలని. రేషన్ కార్డులు ఉన్నవారికి వాళ్ల పిల్లల పేర్లను కూడా నమోదు చేయాలి అని కోరడం జరిగింది. టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ డిమాండ్ చేశారు.

## మండలంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



*జూలూరుపాడు, జనవరి 15 - ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వాకిళ్లను వివిధ రకాల ముగ్గులను వేసి రంగులతో అలంకరించారు ముగ్గులపై గొబ్బెమ్మలను పేర్చారు సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి కనుమ వేడుకలను జరుపుకున్నారు అల్లుళ్ళు బిడ్డలు రాకపోకలతో గ్రామాలలో సందడి నెలకొంది పిల్లలు పతంగులు ఎగరవేసి సందడి చేశారు పండుగ సందర్భంగా మండలాల్లోని వివిధ దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు

## 20 వరకు వ్యవసాయ యోగ్యం కానీ భూముల సర్వే

*జమ్మికుంట ప్రభాత వార్త:*

రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు ప్రక్రియ కోసము నేటి నుండి ఐదు రోజుల పాటు 20.01.2025 వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించబడుతుందని మండల తహశీల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వబడిందని రైతు సోదరులు గమనించి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మహిళల ప్రతిభ వెలకట్టలేనిది .. - ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం..



*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

మహిళల ప్రతిభ వెలకట్టలేనిదని, అన్ని రంగాల్లో వారు తమ ప్రతిభను కనపర్చుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, డిసిసి జిల్లా అధ్యక్షుడు పొందెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు జెబి శౌరీ, బీఎస్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌లు కొనియాడారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని రామవరం ఎనిమిదవ వార్డులో యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడి విజేతలకు బహుమతులు అందజేశారు. నేటి సమాజంలో మహిళలు అబలలు కాదు..సభలలుకాదు అని వివిధ రంగాల్లో నిరూపించుకున్నారని గుర్తు చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో ప్రతి ఒక్క మహిళకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ,తృతీయ తోపాటు మూడు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.అనంతరం పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను నిర్వాహకులు అందజేశారు.మొత్తం ఈ పోటీల్లో 77 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలకు విజేతలుగా భద్రాద్రి జిల్లా సఖి సెంటర్ కో ఆర్డినేటర్ శుభశ్రీ, పంచాయతీరాజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ అంబికా, కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల కంప్యూటర్స్ విభాగం అధ్యాపకురాలు విశాలిని, గౌతంపూర్ వాసి మాధవి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*జూలూరుపాడు, జనవరి 15 - ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. చావా వెంకటేశ్వర్లు రాచబంటి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బక్కిన నరసింహులు నన్నూరి నరసింహారెడ్డి కూరపాటి వెంకటేశ్వర్లు వాసిరెడ్డి రామనాథం ఆర్నే రామయ్య, అర్నే వరలక్ష్మి, కాపా కృష్ణమోహన్ లేళ్ల వెంకటరెడ్డి మాలోత్ మాగీలాల్ నాయక్ ఎల్లంకి సత్యనారాయణ చావా వెంకట రామారావు గుండె పిన్ని వెంకటేశ్వర్లు యాసా నరేష్ అల్లాడి నరసింహారావు చల్లగుండ్ల వెంకటేశ్వర్లు కృష్ణమోహన్ వడ్డే వెంకటనారాయణ రంగారావు కరుణాకర్ పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా మకర సంక్రాంతి కనుమ వేడుకలు

*చంద్రుగొండ ప్రభాతవార్త*



మనకు ఎన్ని పండుగలు ఉన్నా, సంక్రాంతి పండుగ ప్రత్యేకమైనది. సంక్రాంతి అంటేనే సందడి అనేంతగా తెలుగునాట సంక్రాంతి సంబరాలు ప్రసిద్ధి పొందాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడంతో ఉత్తరాయనం మొదలవుతోంది. ఉత్తరాయనాన్ని పుణ్యకాలంగా భావిస్తారు. అందువల్ల మకర సంక్రాంతిని తెలుగునాట ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పునస్కరించుకొని ఊరూరా ముంగిట్లో రంగవల్లుల ముగ్గులు, వేసి గొబ్బెమ్మలను, తీర్చిదిద్దారు. సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల గంటల సవ్వడులు, బుడబుక్కల వాయిద్యాల ధ్వనులు, హరిదాసుల హరినామ కీర్తనలు గ్రామస్తులను కనువిందు చేశాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా నింగిని తాకే విధంగా రంగురంగుల పతంగులను ఎగురవేసి కనువిందు చేసారు. కొన్నిచోట్ల ఆడపడుచులు సంక్రాంతి సందర్భంగా ఇళ్లల్లో బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి లక్ష్మీదేవి పూజలు చేశారు. చిన్నారులకు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కొత్త వస్త్రాలు ధరింపజేసి తెలుగు సంప్రదాయాలు అర్థం అయ్యేలా చేశారు. ఇగ కనుమను పునస్కరించుకొని రైతులకు వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉండే గోవులను, ఉదయాన్నే స్థానం చేయించి. పసుపు, కుంకుమలు, అద్ది ప్రత్యేక పూజలు చేశారు అనంతరం పశువుల కోసం వండిన ప్రత్యేక వంటకాలను పశువులకు ఆహారంగా అందజేశారు.

## ఇండేన్ గ్యాస్ కస్టమర్లకు లక్కీడ్రా



*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ నిర్వహిస్తున్నటువంటి స్టవ్ ఎక్స్చేంజ్ మేళలో వినియోగదారులందరూ పాల్గొని ఈ లక్కీ డ్రాను సద్వినియోగం చేసుకోవాలి అని కొత్తగూడెం ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఎస్.వి.రామ్మోహన్ కోరారు. స్టౌ ఎక్స్చేంజి మేళని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి సూర్యపేట ఎల్ ఎస్ ఏ సీనియర్ సేల్స్ ఆఫీసర్ అంకుర్ ఓలే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండేన్ స్టవ్ని



మాత్రమే వాడాలి అని కోరారు. ఇండేన్ స్టౌ ఎక్స్చేంజ్ మేళ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటర్లు పాల్గొని డ్రా ను నిర్వహించారు. ఇండేన్ ఆయిల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లక్కీ డ్రా విజేతను సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ డ్రాలో విజేతకు 25 గ్రాముల సిల్వర్ కాయిన్‌ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వినియోగదారులతో పాటు కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్ ఎస్ వి రామ్మోహన్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ అంకుర్, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఐ ఎఫ్ టి యు రాష్ట్ర విలీన సదస్సును జయప్రదం చేయండి

**- పాల్వంచలో పోస్టర్ ఆవిష్కరణ**

*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఇఫ్టూ యూనియన్లు ఈనెల 18 వ తారీఖున కొత్తగూడెం లో రాష్ట్రస్థాయిలో విలీనం కాబోతున్నాయని ఈ సందర్భంగా కొత్తగూడెంలో జరిగే భారీ ప్రదర్శన రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో బుధవారం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య మాట్లాడుతూ... భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకపక్క కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నూతన



చట్టాల పేరుతో కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వారు అన్నారు. ఈ నూతన చట్టాలతో కార్మికులు బానిస వర్గంగా మారిపోతున్నారని బ్రిటిష్ కాలం నాటి బానిస వ్యవస్థ అమలు చేయడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తెచ్చిందని వారు అన్నారు. కార్మికుల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం పోరాడుతుందని ఈ క్రమంలోనే రెండుగా ఉన్న ఐ ఎఫ్ టి యు లు విలీనం అవుతున్నాయని వారు అన్నారు. ఈ సదస్సుకి ర్యాలీకి కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కే వాసు, ఏరియా కార్యదర్శి మంకేన వెంకటేశ్వర్లు భవన నిర్మాణం జిల్లా అధ్యక్షులు యర్నం శ్రీను, భవన నిర్మాణ పట్టణ కార్యదర్శి కే నరసింహారావు, ఉపాధ్యక్షుడు రాజేష్ సహాయ కార్యదర్శి మల్లేష్, కోశాధికారి కృష్ణ, వెంకటేశ్వర్లు, లాజర్, సతీష్ బీమా తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## కురుమ సంఘం ఆధ్వర్యంలో నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ క్రికెట్ పోటీలు

*చండ్రుగొండ ప్రభాతవార్త*



కురుమ సంఘం ఆధ్వర్యంలో నాలుగు జిల్లాల స్థాయి క్రికెట్, కబడ్డీ, పోటీలను ఘనంగా నిర్వహించారు. మకర సంక్రాంతిని పునస్కరించుకొని చండ్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాకు, చెందిన కురుమ క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ క్రీడల్లో క్రికెట్ ప్రథమ స్థానం బహుమతి దామరచర్ల, తృతీయ బహుమతి మర్లపాడు టీం సభ్యులు గెలుపొందారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం లక్ష్మీపురం ద్వితీయ స్థానం పెద్ద మునగాల తృతీయ స్థానం దామరచర్ల క్రీడాకారులు గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారులు అందరికీ కురుమ సంఘం నాయకులు ప్రైజ్ మనీతో పాటు మెమోంటులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సానిక మల్లేష్ (కురుమ సంఘం అధ్యక్షుడు), అచ్చన వెంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు), సానిక నాగరాజు( ప్రధాన కార్యదర్శి), బీరకాయల బాబురావు ( కోశాక అధికారి), జడ రామ్ మహేష్ (యూత్ లీడర్), చింతల నాగేశ్వరరావు, సానిక రామ్ మహేష్, కంచరపల్లి నరసిహా రావు, చింతల లక్ష్మణ్ రావు, బన్నె అశోక్, సతీష్, పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



*పాల్వంచ టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

సంక్రాంతి సందర్భంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ లను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ లకు బొకే ఇచ్చి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, ఉండేటి దనయ్య, తదితరులు పాల్గొన్నారు



## వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 20 25 నూతన సంవత్సర క్యాలెండర్ను క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరింప చేసి పంపిణీని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ఆర్యవైశ్య సోదరులందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండి రాణించాలని, వ్యాపార రంగ అభివృద్ధి తోపాటు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలను మరింత పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పా ష, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్, విద్యా కమిటీ చైర్మన్ వందనపు శ్రీధర్, వాణిజ్య విభాగ చైర్మన్ కూర శ్రీధర్, తల్లాడ ఉపేందర్, పసుమర్తి శ్రీనివాస్, ముక్క మనోహర్, చందా శ్రీనివాస్, నరేంద్రుల హేమంత్, గజ్జల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వామిత్రతో కలిసి మొక్కలు నాటిన పొదెం

*చుంచుపల్లి, జనవరి 15 - ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ గత రెండు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ బుధవారం భద్రాచలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యతో కలిసి తైవాన్ మామిడి మొక్కను నాటారు. చిన్నారిని ఆదర్శంగా తీసుకుని ఎంతోమంది చిన్నారులు పెద్దలు పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం నిజంగా ఆనందదాయకం. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేసి ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలని అన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదినం వేడుక



*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత దేశం గర్వించదగ్గ మహిళా నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మాయావతి 69వ జన్మదినం పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్య మంత్రిగా పరిపాలన భాద్యతలు నిర్వహించి పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు అనేక పథకాలు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. సఫాయి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించారని, భూమి లేని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లకు 7లక్షల ఎకరాల భూములను పంచిం దని, 28,419 గ్రామాలకు అంబేడ్కర్ గ్రామ నిర్మాణ పథకం ద్వారా అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. మాయావతి ముందుచూపుతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ల వల్ల కరోనా సమయంలో ఎంతోమందికి ఆక్సిజన్ అంది ప్రాణాలు పోకుండా కపాడారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, రాయరాకుల నరసింహ రావు, శివ, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 15 - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బందితో వెరిఫికేషన్, గ్రామ సభల నిర్వహణ తదితర వాటిపై సమీక్షించారు. నాలుగు పథకాల అమలు గురించి పలు విషయాలపై అవగాహన కల్పించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మకరజ్యోతి దర్శనం



*పాల్వంచ టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్ష పరులు పవిత్రంగా చేసుకునే మకరజ్యోతి దర్శనాన్ని కనుల పండుగల నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, సహాయ పూజారి బృందావనం నరసింహ మూర్తి ల ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుండే పూజలు నిర్వహించారు. శబరిమలై జ్యోతి దర్శనం మాదిరి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో జ్యోతి దర్శనం నిర్వహించారు. మకర జ్యోతి దర్శనంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవస్థానం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, కనగాల రాంబాబు, బందెల శ్రీనివాస్, కాల్వ భాస్కరరావు, మిర్యాల కమలాకర్, భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల దంపతులు మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం కొత్వాల తో పాటు సతీమణి కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు పాత పాల్వంచ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బోనకల్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 కొత్త పథకాల లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు, రెవెన్యూ అధికారులు, ఐకెపి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఈజీఎస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో, తాసిల్దార్, మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత



అధికారులపై ఉన్నదని, ఈనెల 26న ప్రజల కోసం ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రారంభిస్తుందని దీనిలో భాగంగా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని, నాలుగు పథకాల అమలుపై మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ పథకాల అమలుపై గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి 20 వరకు ఆయా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నాలుగు పథకాల అమలుకు ప్రభుత్వ నిబంధనలు ప్రజలకు వివరించి లబ్ధిదారుల ఎంపిక తయారు చేయాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో ఉన్న గ్రామాలలో సిబ్బంది చేపడుతున్న పరిశీలన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత ఈనెల 20 నుండి 24 వరకు ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలని, అభ్యంతరాలు ఏమైనా ఉంటే విచారించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారుల డేటా ఎంట్రీ చేసి కలెక్టర్కు నివేదిక ఇవ్వాలని అన్నారు. ఈ నాలుగు కొత్త పథకాలను మండలంలో సమర్థవంతంగా జాబితాను వేగవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలి



**ముదిగొండ ప్రభాతవార్త.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల గురించి ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత సూచించారు.ముదిగొం డమండల కేంద్రంలోని రైతువేదిక లో మండల అధికారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో డిపివో పాల్గొని మాట్లాడుతూ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పథకాలు, జవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు లబ్ధిదారులకు చేరేలా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు.ఈనెల 20 వతేది నుంచి 24 లోగా ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి గ్రామసభలో లబ్ధిదారుల వివరాలను మండల పరిషత్తు కార్యాలయానికి పప్పించాలని డిపివో తెలిపారు.సమావేశంలో తహసీల్దార్ సునీతా ఎల్జీబెత్,మండల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మీ,యంపీడీఓ శ్రీధర్ స్వామి, ఇరిగేషన్ డిఈ రాంబాబు, ఏవో వేణు యాదవ్ , ఎంపీవో కిషోర్,ఏపీవో రంగనాయకమ్మ,పంచాయతీ కార్యదర్శి లు , ఏఈవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ప్రచారం



**బోనకల్. ప్రభాతవార్త:..**

త్వరలో జరగబోవు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ,టీచర్ ఎమ్మెల్సీగా ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల అభివృద్ధి కై నిరంతరంగా శ్రమిస్తు ,నిలకడగా నిజాయితీగా ఉపాధ్యాయ, అధ్యాపకుల పెన్నిధిగా ప్రభుత్వాలను నిలదీస్తూ శాసన మండలిలో ప్రజావాణి వినిపిస్తున్న ప్రశ్నించే గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డి మరొక మారు శాసన మండలికి పంపించాలని కోరుతూ మంగళవారం నాడు బోనకల్లు మండల పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్ల కొండ. రాంబాబు, టియస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల సాధనకై నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయ పక్షపాతి అలుగుబెల్లి నర్సిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని ఉపాధ్యాయ లోకాన్ని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంప్లెక్స్ కమిటీ కో కన్వీనర్ యం. లవకుశ, టీఎస్ యుటిఎఫ్ నాయకులు బాణోతు. రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పి వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

**బోనకల్. ప్రభాతవార్త,,**



మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు సంగేపు బాబురావు ఇటీవల 24 గంటల కడుపులో నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగింది దానికి సంబంధించిన ఖర్చుల నిమిత్తం గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 17500/మంజూరు అయింది అట్టి చెక్కును గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేడు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గత్తం బాలరాజు, గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకటరావు, కార్యదర్శి బూసి శివాజీ, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు,సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు కోటపర్తి సతీష్, జడ లక్ష్మయ్య, దిరిపురపు సత్యనారాయణ, లింగాల అంజి, యూత్ కమిటీ సభ్యులు ముళ్ళపాటి అబ్రహం, గుజ్జు సురేష్, తోటమాల రవి, గత్తం పున్నారావు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, దిరిపురపు కోటేశ్వరావు, ఖమ్మం శ్రీను, ముగిత్యాల అనిల్, తొర్లపాటి రామారావు, కోట యోహాన్, గుడేకర్ జాన్సన్ మొదలగువారు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**ముదిగొండ ప్రభాతవార్త.**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముదిగొండ మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీఓ మరియు తహశీల్దార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మొదలగు పథకాల గురించి మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా గ్రామ పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులతో ఒక కుటుంబంలా అందరూ తెలిసి ఉంటారు కాబట్టి నిజమైన లబ్ధి దారులను ఎంపిక చేయాలని వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సెక్రటరీలకి అందుబాటులో ఉంటారని తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్ అన్నారు అందరూ కలిసి కట్టుగా పని చేస్తూ అలాగే రాబోయే పది రోజులు అధికారులు అందరం కూడా కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను ఎంపిక చేయాలని ఎక్కడా లోపాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మీ,యంపీడీఓ శ్రీధర్ స్వామి, ఇరిగేషన్ డిఈ రాంబాబు, ఏవో వేణు యాదవ్ , ఎంపీవో కిషోర్,ఏపీవో రంగనాయకమ్మ,పంచాయతీ కార్యదర్శి లు , ఏఈవోలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ లీకై గుడిసె దగ్ధం
## రూ. 8 లక్షల ఆస్తి నష్టం

**రాజపేట, జనవరి 15 ప్రభాతవార్త**

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నవీన్ కు సంబంధించిన పూరిగుడిసె బుధవారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకై గుడిసె దగ్ధమైంది. సమీప నివాసితులు నీటితో మంటల ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గుడిసె పైభాగం ఇంట్లోని నిత్యాసర వస్తువులు బట్టలు నగదు పూర్తిగా బూడిదైపోయింది. గోడలు అక్కరకు రాకుండా పోయాయి. పరిస్థితిని గమనించిన రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమాచారం అందించారు. ఆర్థిక సాయం చేయాలని ఆదుకోవాలని ఇంజ నరేష్ కోరగా గ్రామస్తులు పలువురు స్పందించి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాలిపోయిన గుడిసెను పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం చేశారు

## గీత కార్మికుడికి ఆర్థిక సాయం అందించిన జాగృతి ఫౌండేషన్



**బోనకల్: ప్రభాతవార్త**

మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన గీతకార్మికుడు మంద తిరుపతిరావు కల్లు గీత గీస్తుండగా ఇటీవల తాటిచెట్టు మీద నుండి కిందపడి వెన్నముకకు గాయామై మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ ఛైర్మన్, జాగృతి హాస్పటల్స్ అధినేత ప్రముఖ వైద్యులు కేసగాని రాజశేఖర్ తిరుపతిరావును పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. తిరుపతిరావు కుటుంబ సభ్యులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి చెక్కును అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ మాట్లాడుతూ గీత కార్మికులకు అండగా నిలించేందుకు జాగృతి ఫౌండేషన్ను స్థాపించనట్లు తెలిపారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జాగృతి ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. రానున్న రోజుల్లో జాగృతి ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న, తోడేటి దుర్గాప్రసాద్, కుక్కల నాగేశ్వరరావు, బెల్లకొండ శరత్, సంపెట వాసు, సిపిఐ నాయకులు బుర్రి నాగేశ్వరరావు, మరీదు నాగేశ్వరరావు, పోతగాని పుల్లారావు, ఉపేందర్, మందా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికను విజయవంతం చేయాలి

**-లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**- మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం**

**- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**

**- జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి**

**- ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

*కొత్తగూడెం, జనవరి 15 - ప్రభాతవార్త:*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా కలెక్టర్ కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, తదితర అధికారులతో సమీక్షించారు. ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న ..నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.




**– రైతు భరోసా పథకం...**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల వ్యవసాయ భూములను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**– ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం...**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 202324 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**– కొత్త రేషన్ కార్డులు...**

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు.

**– ఇందిరమ్మ ఇళ్ల పథకం....**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

# సరదాగా కాసేపు

**- గాలిపటాలతో యువత కేరింత**

*కొత్తగూడెం, జనవరి 15 - ప్రభాతవార్త:*



సంక్రాంతి పర్వదినం సందర్భంగా కనుమ నాడు గాలిపటాలను ఎగురవేస్తూ యువకులు కేరింతలు కొట్టారు. కేవలం యువకులే కాదండోయ్.. చిన్నా పెద్దా... ఆడ మగా.. ఇలా



అందరూ చేరి తమ ఇంటి డాబాలపై చేరి గాలిపటాలను గాల్లో ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. ఆకాశంలోకి పైకి వెళ్తున్న గాలిపటాలను చూసి గాలి వీస్తున్న దానికి అనుగుణంగా పతంగులను ఎగురవేస్తూ ఎంత ఎత్తుకు వెళ్తున్న కొద్ది దారాన్ని వదులుతూ పోటాపోటీ పడి మరీ



పతంగులు ఎగురవేశారు. సెలవుదినాలు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు.. అదే విధంగా చలికాలంలో రోజంతా చల్లగా ఉండటంతో అందరూ పతంగులు ఎగురవేశారు.



## వైభవోపేతంగా రామయ్య నిత్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం,నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్చరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్ష సభ్యులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వికాస తరంగీణి ఆధ్వర్యంలో గోదారంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవము

**ఖమ్మం కల్చరల్ జనవరి 15 ప్రభాతవార్త :**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి దివ్య మంగళాశాసనములతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయరుస్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో బుధవారం కమాన్ బజారు పుల్లఖండం టవర్స్ లో సామూహిక శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది . అంతకుముందు ఆరాధన , తీర్థ గోష్టి అనంతరం శ్రీకృష్ణ గోశాల పర్యవేక్షణ తర్వాత జడ్పీ సెంటర్ పొలాస్ నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ మీదుగా శోభాయాత్రను నిర్వహించారు . శ్రీ విల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే ఆళ్వారుకు తులసి వనంలో పసి పాపగా దొరికిన గోదాదేవి సాక్షాత్తు ఆ భూదేవి అవతారమని , చిన్న వయసు నుంచే శ్రీకృష్ణుని గోదాదేవి తన భర్తగా భావిస్తూ , అయన కోసం అల్లిన పూలమాలలను ముందుగా తాను ధరించేది . ఇది చూసి కలవరపడిన విష్ణుచిత్తుడు గోదా దేవిని కోపిస్తే స్వయంగా



శ్రీరంగనాయకుడే విష్ణు చిత్తునికి స్వప్నంలో కనిపించి తనకు ఆ మాలలే తనకు ఇష్టమని చెప్పడం జరిగింది . విష్ణుచిత్తునికి కలలో కనిపించిన రంగనాథుడు "విష్ణుచిత్తుడు గోదా దేవిని తీసుకొని మేళతాళాలతో శ్రీరంగం వస్తే సాక్షాత్తూ పాండ్యమహారాజు ఛత్రధ్వజ చామరాదులతో , రత్నాదులచే అలంకరించబడిన దంతపు పల్లకిలో స్వాగతిస్తాడని , అక్కడే తాను గోదాదేవిని వివాహం అడుతాడు . విష్ణుచిత్తుడు కలలో రంగనాయకుడు చెప్పినట్లుగా గోదాదేవిని , విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు . పెళ్లి కూతురిగా అంతరాలయంలో ప్రవేశించిన గోదాదేవి అందరూ చూస్తుండగానే ఆ రంగనాథునిలో ఐక్యమవుతుంది . పెళ్లి కాలేదని బాధపడుతున్న వారు , వివాహంలో ఆటంకాలు ఎదుర్కొంటున్న వారు భక్తిశ్రద్ధలతో శ్రీ గోదా రంగనాథుల కల్యాణం చూస్తే అవివాహితులకు కళ్యాణ ప్రాప్తి కలుగుతుందని , అలాగే భార్య భర్తల మధ్య అపార్థాలు ఉంటే తొలగిపోయి అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుంది సకల శుభాలను పొందుతారు . ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోల శ్రీనివాస్ , సభ్యులు భోజట్ల శాంతి శ్రీ , దొడ్డపనేని సాంబశివరావు , రవీంద్ర , మైత్రి , జెట్ల ఫ్రీతి రాణి , ఉష , లక్ష్మీనారాయణ , కోట్ల మాధవరావు , పుల్లఖండం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు .




# నేల సారవంతానికి రైతులు పీఎస్బీని వినియోగించాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి

**రఘునాథపాలెం జనవరి 15 ప్రభాత వార్త**



రైతులు పాస్ఫరస్ సాల్యూ బులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతం అవుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. పీఎస్బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. బుధవారం వి వెంకటయపాలెం రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫాస్ఫరస్సాల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వ్యవసాయానికి, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఇవి మట్టిలో ఉన్న అసొల్యూబుల్ ఫాస్ఫరస్ను పంటలు ఆహారం తీసుకోగలిగిన సొల్యూబుల్ రూపాలకు మార్చుతాయన్నారు. క్లస్టర్ లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి, అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్బీని అందిస్తున్నామన్నారు. ఈ పీఎస్బీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 15 ప్రభాత వార్త**



మండలం కాకర్ల గ్రామంలో బుధవారం 15 తారీఖున తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు క్రీ.శే, నందమూరి తారక రామారావు గారి విగ్రహా ఆవిష్కరన పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బక్కని నరసింహులు.. గారు, టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి.. గార్ల చేతుల మీదుగా విగ్రహవిష్కరణ జరిగింది, ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఆహ్వానితులు వైరా శాసనసభ్యులు బానోతు రాందాస్ నాయక్, హాజరైయ్యారు, వైరా నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు అధ్యక్షత వహించారు, వీరితోపాటు సీనియర్ టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాపా కృష్ణమోహన్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, కొండబాల కర్ణాకర్, కనుకుంట్ల కుమార్, కాట్రం స్వామి, ఆరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, మండపూడి శ్రీనివాస్, తాత సుధాకర్, అప్పారావు, మల్లాది హనుమంతరావు, రావుట్ల సత్యనారాయణ, కిలారు సురేందర్, ఆరెం రామయ్య, మార్నిడు పుల్లారావు, అబ్దుల్ మజీద్, గుండెపిన్ని నాగేశ్వరావు, తెలుగుదేశంపార్టీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు స్థల ధాత హరికృష్ణ, భారీ సంఖ్యలో పసుపు సైనికులు పాల్గొని విజయవంతం చేశారు,

# విజేతలకు బహుమతులు పంపిణీ

**రఘునాథపాలెం జనవరి 15 ప్రభాతవార్త**




మండల పరిధిలోని జీకే బంజర గ్రామంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదిలాబాద్ సివిల్ జడ్జి భూక్య హుస్సేన్ మాట్లాడుతూ.. పండుగలు ఐక్యతను పెంచుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మహిళా సమస్యలను కళ్లకు కట్టినట్టుగా ముగ్గు వేసిన యువతిని అభినందించి, ప్రత్యేక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ బాణోత్ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు టీఆర్ఎస్ పార్టీ బోడ శ్రీను, మాలోతు వీరన్న, కృష్ణ, బాణోత్ బావసింగ్, మాలోత్ డేవిడ్ రాజ్. ఇనపాల మల్లయ్య, పిన్ని భద్రయ్య, బానోత్ వీరబాబు, కృష్ణ, వేముల ఉపేందర్, రామకృష్ణ, భాష, బానోతు సరేష్, సురేష్, భూక్య బాలాజీ, బానోత్ రామారావు, బాదావత్ రవి, బానోత్ రవి, బానోతు శ్రీను, కొంగర శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతీ, ద్వితీయ, తృతీయ బహుమతులు బానోత్ శాలు, బోడ శైలు, బానోత్ సత్య అందుకున్నారు.

# క్వార్టర్ ఫైనల్‌కి చేరిన యూసుఫ్ కప్

**బూర్గంపహాడ్ జనవరి 15 ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచలు క్వార్టర్ ఫైనల్ చేరాయి . నేడు 4 క్వాటర్ ఫైనల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు బుధవారం మొదటి ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచులో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఫరీద్ 11 కొత్తగూడెం జట్టు 10 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది 113 పరుగుల విజయ లక్ష్యంతో చాటింగ్ చేసిన ఆర్కే లెవెన్ మణుగూరు జట్టు 10 ఓవర్ లలో 60 పరుగులు చేసి ఓటమి చవిచూసింది బ్యాటింగ్ లో 18 పరుగులు చేసి బౌలింగ్ లో 2 వికెట్లు తీసిన ఫరీద్ ఎలేవన్ కొత్తగూడెం ఆటగాడు వంశీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు రెండవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసినటువంటి హరి డ్రై హాట్ కోర్ ఫ్యాన్స్ పాల్వంచ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 61 భారీ పరుగులు చేసింది 62 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ చేసిన న్యూ స్టార్ అశ్వరావుపేట జట్టు చేజింగ్ లో 6.3 ఓవర్లలో 63 పరుగులు చేసి విజయం సాధించింది బౌలింగ్ లో 2 కీలకమైన వికెట్లు తీసిన అశ్వరావుపేట ప్లేయర్ సుబ్బు మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు మూడవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన పండు స్ట్రైకర్స్ కొత్తగూడెం జట్టు నిర్ణీత ఓవర్ గాను ఐదు వికెట్లు నష్టపోయి 91 పరుగులు చేసింది 92 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన బ్లూ క్యాప్స్ భద్రాచలం జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్ట పోయి 72 పరుగులు చేసి ఓటమి చెందింది బ్యాటింగ్లో పది పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి బౌలింగ్లో మూడు వికెట్లు తీసిన పండు స్ట్రైకర్స్ ప్లేయర్ నజీర్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు నాల్గవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు నిర్ణీత 10 ఓవర్లకుగాను 7 వికెట్లు నష్టపోయి 75 పరుగులు చేసింది 76 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన జగన్నాథపురం 9.5 ఓవర్లలో 48 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యి ఓటమి చెందింది రెండు ఓవర్లు వేసి మూడు వికెట్లు తీసిన అంతర్జామీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు.



# పాపటపల్లి లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేత

**రఘునాథపాలెం జనవరి 15 ప్రభాత వార్త**



మండల పరిధి లోని పాపటపల్లి లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి..చిన్నా పెద్ద తేడా లేకుండా గ్రామస్తులంతా వేడుకల్లో పాల్గొన్నారు..పండుగ ని పురస్కరించుకొని సంస్కృతీ సంప్రదాయాలని ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు..విజేతలకి నగదు బహుమతులని అందించారు.ఇతర గ్రామాలకు చెందిన మహిళలు ఈ సంబరాలకు హాజరవ్వడంతో గ్రామం లో రోజంతా సందడి నెలకొంది.. ఈ ఉత్సవాల్లో సీనియర్ జర్నలిస్ట్ కురాకుల గోపి , మాజీ సర్పంచ్ దుంపటి నగేశ్ , గ్రామ పెద్దలు అప్పని శంకర్, చచ్చు లక్ష్మీ నారాయణ , వుయ్యూరు లక్ష్మయ్య, పావురాల ఉషాబాబు , పర్వత సైదులు తదితరులు హాజరయ్యారు..

# జ్యోతి దర్శనం

**ఖమ్మం కల్చరల్ జనవరి 15 ప్రభాతవార్త:**



ఖమ్మం శ్రీనివాస నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జ్యోతి దర్శనం ను నిర్వహించారు .




# ఆనందోత్సాహాలతో సంక్రాంతి

- ఇళ్ల ముందు సంక్రాంతి రంగవల్లులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 : మండలంలోని ప్రజలు మంగళవారం సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఆనందోత్స వాలతో నిర్వహించారు. ఆడపడుచులు, అల్లుళ్ళ రాకతో ఇళ్ల కళకళలాడాయి. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు, బంధువులు గ్రామాల్లోకి చేరుకుని





పిల్లలు, పెద్దలు మైదానానికి వచ్చి పతంగులు ఎగురవేశారు. అన్ని ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, జంతికలు, చక్రాలు అన్ని రకాల పిండివంటలు తయారు చేశారు. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు. వరసగా మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగ ప్రజలందరీ జీవితాల్లో వెలుగులు ప్రసాదించి భోగ భాగ్యాలు నింపాలని కోరుకున్నారు.

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆంధ్రాలో కోడి పందెలకు హాజరైన పార్టీ కార్యకర్తలో కలిసి సందడిసేపి ఆందరిలో పండగ ఉత్సాహాన్ని నింపారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తనతో పాటు కార్యకర్తలతో ఆంధ్రాకు వెళ్లి కోడి పందెలో పాల్గొన్నారు. మూడవరోజు బుధవారం కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



## పేరంటాల చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలి

- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.మధుసూదన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 :




మణుగూరు మండలంలోని పేరంటాల చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు నుంచి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేసి రోడ్డుకు ఇరువైపులా లైట్లు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యంగా ప్రమాదాల నివారణకు ప్రత్యేచర్యలు తీసుకోవాలన్నారు. పూర్వం కాకతీయుల కాలంనాటి పేరంటాలచెరువు చుట్టూ అడవులతో ఆహ్లాదరకంగా ఉండేదని మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ఇక్కడికి చెరుకొని సరదాగా గడిపిపోతారని, చెరువులో బోటు ఏర్పాటుచేసి పర్యాటకంగా అభివృద్ధిచేస్తే ఆహ్లాదకర వాతావరణంలో ఎంతోమంది మానసిక ప్రశాంతత పొందుతారన్నారు. ఈ సమావేశంలో కె.రామకృష్ణ, పి.సంజీవరెడ్డి, వి.జ్ఞానయ్య, ఎం.రాజేందర్, యాకయ్య పాల్గొన్నారు.

## ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 :



మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ఐద్వా డీవైఎఫ్ఐ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, కుంజా బాబూరావు, లొడిగ రామారావు, కుంజా నర్సింహారావు, వరదయ్య, తోట పద్మ, బొల్లం రాజు, కుంజా రాజు, రాజా, పావని, రమాదేవి, కళ్యాణి, నాగేశ్వరరావు, నర్సయ్య, రవీందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని తన నివాసంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని పలుమండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్చాలు, స్వీట్‌ప్యాకెట్లు అందజేసి శాలువాతో సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 :



మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన శ్రీభ్రమరాంబ సమేత శ్రీవైద్యనాథలింగేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ పన్నాల సమ్మిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని గోల్డ్‌షాప్ లైన్ రామాలయం వీధికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు చిర్రా సోములుగౌడ్ గుండెపోటుతో మృతిచెందడంతో వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయ సన్నాహక సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 15 : మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేయబోయే రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల పరిశీలన, జాబితా తయారీపై సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20వరకు పరిశీలన, 20 నుంచి 24వరకు జాబితాపై గ్రామసభలు నిర్వహిస్తామని అన్నారు. వీటన్నింటికి భూభారతి రెవెన్యూ డేటా, ఇంటింటి సర్వే డేటా, ఉపాధిహామీ కార్డుల డేటాల ఆధారంగా పరిశీలన జరిపి ఈ నెల 26న లబ్ధిదారులకు పత్రాలు జారీచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్పెషల్‌ఆఫీసర్ సత్యప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏవో రాహుల్, డీటీ కృష్ణ, ఆయా ప్రభుత్వశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పునర్వసు మండపంలో ఘనంగా రాపత్తు ఉత్సాహం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



శ్రీ సీతారామచంద్రస్వామి వారి వైకుంఠ అధ్యయనోత్సవాల్లో భాగంగా బుధవారం గోదావరినది తీరాన ఉన్నటువంటి పునర్వసు మండపములో రాపత్తు మహోత్సవం వైభవపేతంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం రామకృష్ణ దంపతులు నిర్వహిస్తారు.రాపత్తోత్సవానికి ముందుగా స్వామి వారిఉత్సవ మూర్తులను ఆలయం నుండి మేల తాళాలతో కోలాటాలతో స్వాగతం పలికి పల్లకి పై ఊరేగింపుగా లక్ష్మణ సమేతంగా గౌతమీనది తీరాన్ని ఉన్నటువంటి పునర్వసు మండపానికి చేరుకున్నారు. అర్చక స్వాముల వేదమంత్రాల నడుమ రాపత్తు మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రాపత్తు మహోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## క్విజ్ వ్యాసరచన పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

బూర్గంపహాడ్, జనవరి 15,ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామంలో మంగళవారం నేషనల్ యూత్ వీక్ పార్టిసిపేషన్ డే కార్యక్రమం నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఖమ్మం భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్విజ్ ,వ్యాస రచన పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్గనైజేషన్ ఫౌండర్ భూక్య వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా క్రమశిక్షణతో సరైన మార్గంలో నడవాలని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పినపాక పట్టినగర్ మాజీ సీనియర్ వైద్యులు వర్ధనం, భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బానోత్ వెంకటేశ్వర్లు , రామక్రిష్ణ, మహేందర్, అశోక్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేకపూజలు

నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త

మకరజ్యోతి దర్శనం పురస్కరించుకొని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప



దేవాలయం ప్రాంగణం యందు ఆలయ కమిటీ స్వామివారి ఆభరణాలు నగరంలో శిరస్సుపై ధరించి ఊరేగింపుగా ఆలయ దర్శనం చేసుకొని జ్యోతులు వెలిగించారు. కమిటీ బృందం చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాంఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తిక్, ఆలయ గుమస్తా, దేశిరాములుతో పాటు కమిటీ బృందం స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన నాయకులు

నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త

మండలంలోని సంక్రాంతి కనుమ పర్వదినం సందర్భంగా నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని వారి స్వగృహంలో నల్లబెల్లి



బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంచార్జులు ఇంగ్లి శివాజీ, మామిళ్ల మోహన్‌రెడ్డి, నల్లబెల్లి గ్రామ పార్టీ అద్యక్షుడు క్యాతం శ్రీనివాస్, పాండవుల రాంబాబు, మాటూరి హరీష్, బొమ్మిడి శివరెడ్డి, బోడ సురేష్, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 'కంది'వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని కొసవాడలో కంది వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, కంది రవిచైతన్య రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 105మంది పోటీదారులు ఇందులో పాల్గొని తీరొక్క రంగులతో వివిధ అంశాలపై వేసిన ముగ్గులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో రొడ్డ సుకన్య ప్రథమ, గాదరాజ పూజ, ఉప్పునూతుల సమత ద్వితీయ, పర్శ స్రవంతి తృతీయ, అల్లాడి స్రవంతి నాల్గవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు పోటిల్లో పాల్గొన్న మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని



పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. అంతేగాక ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప్పునూతుల రాజు, రాయ రాకుల శ్రీకాంత్, పర్శ రాజేష్, ఉప్పుల రాంప్రసాద్, వైనాల శ్రీరాం, అఖిల్, కార్తిక్, అరవింద్, పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ల విలీన సభను జయప్రదం చేయండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

జనవరి 18న కొత్తగూడెంలో జరుగు ఐఎఫ్టియు ల విలీన సభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.బుధవారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏరియా కమిటీ సమావేశంలో మరియు మండల పరిధిలోని ముకుందాపురం క్యాంప్ సెంటర్లో నిర్వహించిన పోస్టర్ల ఆవిష్కరణలో మాట్లాడారు. దేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణానికి,ఉద్యమ విస్తరణకు జనవరి 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్టియులు విలీన మవుతున్నాయని అన్నారు.ఈ విలీన సభకు ఐఎఫ్టియు ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ,సాధినేని వెంకటేశ్వరావు,జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్,జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, పి.ప్రసాద్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు నాయకులు కొండపల్లి శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాస్,టి యుఎం చారి,రామిశెట్టి నరసింహారావు,భయ్యా వరప్రసాద్,ఎల్. ధనంజయ,అదేర్ల అంజయ్య, మహేందర్,తొండల సర్వయ్య,ఉప్పలయ్య,సైదులు,గంగారపు కోటయ్య,ఆర్కే, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం దంపతులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడులో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, టిజిఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఇల్లందు కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జవాన్, రైతన్నలకు ఘన సన్మానం



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :

కనుమ పండుగ, నేషనల్ ఆర్మీ డే ను పురస్కరించుకొని మాజీ సైనిక ఉద్యోగిని, రైతులను ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కనుమ పండుగ, జాతీయ సైనిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మెయిన్ రోడ్డు లోని కటకం సెలక్షన్స్ వస్త్ర దుకాణం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో రైతులు, సైనికుల స్థానం ఎంతో ఉన్నతమైందని, దేశానికి వారే వెన్నెముకతో సమానమని, వారిని సత్కరించుకోవడం మహత్ భాగ్యమని పేర్కొన్నారు. సమాజంలో అటు రైతు, ఇటు సైనికుడు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని కలిగి ఉన్నారని, వారు లేనిదే మనం లేమని, సమాజంలో ప్రతి ఒక్కరు వారి ఔన్నత్యాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ప్రతినిధులు కండె రమేష్, అర్వపల్లి రాధాకృష్ణ, చిదిరాల లింగయ్య, పల్లెర్ల చంద్రశేఖర్, ఎలుగూరి మధుబాబు, జొన్నల ఉపేంద్రనాథ్, ఓరుగంటి పవన్ కుమార్, కటకం సుమన్, కటకం పెద్ద సత్యనారాయణ, చిన్న సత్యనారాయణ, కటకం ప్రసాదరావు, దోకుపర్తి అంజయ్య, గ్రంథసిరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 20 న చలో ఐటీడీఏ..

ఇల్లందు, జనవరి 15, ప్రభాతవార్త:

ఆదివాసీల కోసం కొత్త చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న చేపట్టిన చలో ఐటిడిఏ భద్రాచలం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఈసాల సురేష్ పిలుపునిచ్చారు. మండలంలోని బుజ్జాయిగూడెం వద్దనున్న సమ్మక్క, సారక్క గద్దెల వద్ద బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసిల కోసం కేటాయించిన చట్టాలు, రిజర్వేషన్లు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయన్నారు. గతంలో తీసుకువచ్చిన జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసి జాతి తీవ్రంగా నష్టపోయిందన్నారు. 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలోకి వలసలు ఎక్కువ అయ్యాయని అన్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతం కాస్త మైదాన ప్రాంతంగా, అభివృద్ధి చెందిన ప్రాంతంగా ప్రకటించే ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. దానివలన ఆదివాసీల ఉనికి ప్రశ్నార్ధకంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతంలోని కలెక్టర్లు, పి ఓ లు చొరవ తీసుకొని ఆదివాసీల హక్కులను కాలరాయకుండ, చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, రవి, పవన్, గోవర్ధన్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కోటయ్య, ప్రభాకర్, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

## నేడు కళ్ళు మెమోరియల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్....



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లు మెమోరియల్ కప్ 2025 కొత్తతండా పంచాయతీ లోని న్యూ స్టార్ 11యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో బుధవారం సెమీ ఫైనల్లో మ్యాచ్ వెంకట్యతండా, టేకులపల్లి టైగర్స్ జట్లు మధ్య జరిగిన మ్యాచ్ నువ్వ నేనా అన్నట్టుగా జరిగిన మ్యాచ్లో టేకులపల్లి టైగర్స్ విజేతలుగా నిలిచారు. ఈ మ్యాచ్లో బౌలింగ్ లోను, బ్యాటింగ్ లోను ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన టైసన్ కు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందజేశారు.నేడు అనగా ఈ నెల 16వ తేదీన జరిగేటువంటి ఫైనల్ లో టేకులపల్లి టైగర్స్, న్యూ స్టార్ 11 టీమ్లా మధ్య ఫైనల్ మ్యాచ్ తో ఈ టోర్నమెంట్ ముగుస్తుంది. ఈ మ్యాచ్లో విజేతలకు మొదటి బహుమతి 25000 రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతి 15000 రూపాయలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది అని కళ్ళు మెమోరియల్ మేనేజ్మెంట్ కుమార్, వెంకటేష్, హనుమంతు, వంశీ, రాజా తెలిపారు.

## ఘనంగా బోగి పండ్లు వేడుక

వైరా, జనవరి15,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రేచర్ల బజార్‌లో సంక్రాంతి సందర్భంగా రేచర్ల శ్రీకాంత్, మౌలిక దంపతుల కుమారుడు చిన్నారి రేచర్ల మోక్షిత్‌కి బోగి పండ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మోక్షిత్‌ని రేగి పండ్లు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

*గణపురం జనవరి 15 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ గౌడ్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడగా చెయ్యి. కాలు. చాతి కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చుట్టుపక్కల వారు 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి. మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్. మామిండ్ల వెంకటేశ్వర్లు. గౌడ్. ఆరెల్లి శంకర్ గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం

*భూపాలపల్లి రూరల్, జనవరి 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం లక్ష పసుపు కొమ్ముల నోము పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి భూపాలపల్లి మాజీ ఎంపీపీ మండల విద్యాసాగర్ రెడ్డి, టిఆర్ఎస్ అధినేత టిఆర్ఎస్ నాయకులు బోనగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామినేని రవీందర్, నలిమెల సదయ్య ,ఎల్ఐసి ఏజెంట్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



*గణపురం జనవరి 15 ప్రభాతవార్త*

ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎం కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశి కుమార్ ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్ రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.

## ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలి



*పర్వతగిరి, జనవరి 15, ప్రభాతవార్త*

ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని మామునూరు ఏసీపీ తిరుపతి అన్నారు. బుధవారం అన్నారం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు ఉత్సవాలు సావుగా నిర్వహించేందుకు అందుకు సహకరించాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సిఐ రాజగోపాల్, పర్వతగిరి ఎస్ఐ భోగం ప్రవీణ్, బొర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ ఉన్నారు.

## విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

### -ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగెల కుమార్

*నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త*

భారత కార్మిక సంఘాల సమైక్య రెండు ఐఎఫ్టియు ఈ నెల 18వ తేదిన భద్రాద్రి కొత్తగూడెంలో విలీన సభ జరుగుతున్నాయని ఈ సభను నేటి కార్మిక వర్గం విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని నర్సంపేట ఐఎఫ్ట్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు బరిగెల కుమార్, గొర్రె ప్రదీప్‌లు



పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేటలోని స్థానిక న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు కుమార్, ప్రదీప్‌లు మాట్లాడుతూ భారత కార్మిక వర్గంలో ఐఎఫ్టియుకు ఒక చారిత్రక నేపథ్యం ఉందని 1978లో ఏర్పడినటువంటి ఐఎఫ్టియు నాటి నుండి నేటి వరకు కార్మిక సభ్యుల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని తన చరిత్రను ఎన్నో విజయాలను సాధించిందని ప్రస్తుత పాలకవర్గాలు వృత్తి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తుందని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వస్తుందని దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన సంఘాలు కార్మిక వర్గానికి చేస్తున్న ద్రోహాన్ని వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గ విప్లోవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తుందని అన్నారు. నేడు కార్మిక వర్గం దేశంలో అధికారంలో ఉన్నటువంటి పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి విధానాల మూలంగా కార్మిక వర్గం దిక్కుతోచని స్థితిలు ఉన్నాదని అటువంటి కార్మిక వర్గానికి చేయూతనివ్వాల్సిన అవసరం విప్లవ కార్మిక వర్గం మీద ఉందని అందుకు కార్మిక వర్గం ఐఎఫ్టియు పక్షాన నిలబడి ఉండాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరుణ్అశోక్, గొర్రె ప్రదీప్, శివ, కుశకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు

*చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాల్లో లబ్దిదారుల ఎంపికపై సంబంధిత అధికారులకు బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు



భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు వంటి వాటిపై ప్రత్యేక కార్యచరణ రూపొందించిన విషయం తెలిసిందే. దీనిపై గ్రామస్థాయిలో చేపట్టాల్సిన సర్వే తీసుకోవాల్సిన చర్యలు వంటి అనేక అంశాలపైన సంబంధిత గ్రామ ప్రత్యేకాధికారుల బృందానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మండల ప్రత్యేకాధికారి డా.బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారి చేసిన నియమాల మేరకు అధికార యంత్రాంగం నేటి నుండి ఉదయం 8గంటలకు చేరుకోవాలన్నారు. గ్రామ సభను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి తప్పిదాలు లోటుపాట్లు లేకుండా ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. దీనిని మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## గౌరవ న్యాయ స్థానంపై సంపూర్ణ విశ్వాసం ఉంది

### - కూనంనేని సాంబశివరావు

*కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి తన అఫిడవిట్లో తప్పులు ఉన్నాయని రాజకీయ ప్రత్యర్థి ప్రోద్భలంతో ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఈ పిటీషన్లోని ఆరోపణలకు ప్రాధమిక ఆధారాలు లేవని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుప్రీమ్ కోర్ట్ బుధవారం తీసుకున్న నిర్ణయంపై కూనంనేని స్పందిస్తూ సదరు వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్లో ఎలాంటి ప్రాధమిక ఆధారాలు లేవని సుప్రీమ్ కోర్టులో పిటిషన్ వేయడంతో స్పందించిన సుప్రీం కోర్ట్ ఈ కేసును హై కోర్టులోనే తేల్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందని కూనంనేని తెలిపారు. ఈ కేసుపై విచారణ హైకోర్టులోనే కొనసాగుంతుందని, ఈ రోపణలపై అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని, స్వార్థపు ఆలోచనలతో ఓటమి చెందిన ఒక రాజకీయ ప్రత్యర్థి ప్రేరణతో హైకోర్టులో వేసిన ఈ కేసి వీగి పోతుందని, న్యాయస్థానంపై తనకు విశ్వాసం ఉందని, అంతిమంగా న్యాయం గెలుస్తుందని కూనంనేని ధీమా వ్యక్తం చేశారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు



*పాల్వంచ టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చివరి రోజుగా ఈరోజు రేపు కావడంతో సంక్రాంతి సంబరాలు చేసుకుంటూనే తెలుగుదేశం సభ్యత్వ ముమ్మరముగా చేయడం జరిగింది. అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని రేగళ్ల నివాసి ఆకిరెడ్డి శ్రీనివాస్, ఎలియాస్ రేగళ్ల శ్రీను, తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అందులో భాగంగానే పాల్వంచలో దమ్మపేట సెంటర్లో సభ్యత్వం ఇచ్చి పార్టీ కండువా కప్పి అతనిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో, కనగాల అనంత రాములు, కాపా కృష్ణమోహన్, ములకలపల్లి సొసైటీ డైరెక్టర్ సుధాకర్ పాల్వంచ సొసైటీ డైరెక్టర్ జరుగును సీతారాం బాబు సాంబశివరావు, బెల్లంకొండ బాబురావు, భద్రం , చంద్ర రవి, వీరమాచినేని నరేష్, తాత భాస్కరరావు, పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



*చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమీనాబాద్ మోడల్‌పాఠశాల వైస్ చైర్మన్ కళకొండ లక్ష్మణమూర్తి, ఇటీవలే అకాల మరణం చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, రవికుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలతో సమాజంలో స్నేహం ఐక్యతను పెంపొందించాలి

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరస య్య



కారేపల్లి ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పండుగలతో సమాజంలో స్నేహం ఐక్యతను పెంపొందించేలా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో యువతీ యువకులను ఉత్సాహ పరిచేందుకు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలు ముగ్గులు, శంషా నిమ్మకాయ, కుండ కొట్టుడు పోటీలు నిర్వహించారుఅనంతరం ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడలు ముగ్గుల పోటీలు, నిమ్మకాయ శంషా ఆట డాన్స్ పోటీలు నిర్వహించడం వలన యువతి యువకుల్లో ఐక్యత, స్నేహం,సుహృద్భావ వాతావరణం, మానసిక ఉల్లాసం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. నేడు సమాజంలో విష సంస్కృతి,అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, పేదరికం, మోసాలు,స్త్రీలపై అత్యాచారాలు అధికం అయ్యాయన్నారు.,ప్రభుత్వాలు మద్యపాన వ్యాపారాలు చేయడం,త్రాగిన ప్రజలు ప్రక్కదారులు పట్టడం వలన,శ్రమ సంస్కృతి మరుగున పడిపోతుందని, పెట్టుబడిదారీ వర్గాలు లాభ పడుతున్నాయని అన్నారు. ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సినిమాలు, టీవీ సీరియల్లో ప్రజలలో ఈర్ష ద్వేషాలు, పగ, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నయనీ అన్నారు. కుటుంబాలలో కలతలు, తగాదాలు సృష్టిస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి పిడిఎస్యు రాష్ట్ర నాయకులు కాంపాటి పృథ్వి గుమ్మడి పవిత్ర టిపిటిఎఫ్ నాయకులు గుమ్మడి పాపారావు గుమ్మడి సమ్మయ్య మాస్ లైన్ మండల నాయకులు బిక్క సాని భాస్కర్ రంగ్య వెంకన్న సూర్య పాక అనసూయ సరోజిని ధరావత్ సక్రు రామారావు కనకరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నిరుపేద మైనార్టీ కుటుంబానికి గౌసుద్దీన్ చేయూత



కారేపల్లి ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబానికి జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్ 11వేల రూపాయలు విలువచేసి వస్తువులను బుధవారం అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన యాకూబ్ పాషా కూతురు కరీమా వివాహ సందర్భంగా పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్, రైస్ కుక్కర్, దివాన్ కాట్ కుర్చీలు సుమారు 11000 కానుకగా అందించారు. కుటుంబ సభ్యులు గౌసుద్దీన్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని, ఆపదలో ఉన్నవారికి తన ఆర్థిక స్తోమతతో సహాయకార్థంగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్ అబ్దుల్లా వాహిద్ వాహద్ ఫిరో జ్ సాంబ ముస్తాక్ యాకుబ్ పాషా సింగరేణి గ్రామపంచాయతీ వర్కర్స్ సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ నలుగురికి గాయాలు



కారేపల్లి ప్రభాతవార్త

ఇల్లందు నుండి ఖమ్మం వెళుతున్న ఆర్టీసీ బస్సు ను కారేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఖమ్మం నుండి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనగా ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా బల్లే పెల్లికి చెందిన కృష్ణకుమారి అనే మహిళ తలకు గాయాలయ్యాయి క్రాస్ రోడ్ నుండి రోడ్డుపై నడిచి వెళుతున్న భట్టు బాజు అనే వృద్ధురాలిని తప్పించబోయిన లారీ డ్రైవర్ (టిజి 29టి 2124)ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు(టిఎస్ 28జడ్ 0008)ను ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ వెనుక భాగం నుండి చివరి వరకు ఉన్న బస్ అద్దాలు పగిలిపోయాయి కాగా ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా కృష్ణకుమారి అనే మహిళ తలకు గాయాలైనాయి అలాగే రోడ్డుపై నడిచి వెళుతున్న బాజు అనే వృద్ధురాలు కింద పడక గాయాలు అయ్యాయి గాయాలైన వారిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు 64 ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో రోడ్డు కిందకు బస్సు ను పూర్తిగా దించడంతో పెను ప్రమాదం తప్పింది విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్ ఐ రాజారామ్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత ఉమాశంకర్

కారేపల్లి ప్రభాతవార్త:

సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ ,నాయకులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రపురంలోని ఆయన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సింగరేణి మండలానికి ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని నిధులు కేటాయించి, మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుడిగాలి బిక్షమయ్య, రెడ్డబోయిన జగ్గయ్య, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్విస్తృత పర్యట న



కారేపల్లి ప్రభాతవార్త

సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. భాగ్యనగర్ తండా గ్రామంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యరాం మాజీ సొసైటీ చైర్మన్ వాంకుడొత్ సామ్య నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లావుడియా ఈర్యా నాయక్ తండ్రి లావుడియా రంజిత్ కుమార్ భాగ్యనగర్ తండా టీడీపీ మాజీ ఎంపీటీసీ గుగులోత్ రాములు కొత్తూరు గ్రామానికి చెందిన అజ్మీర చంద్రావతి చిన్నమడంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ బాణోత్ రమేష్ తండ్రి బాణోత్ మాన్ సింగ్ మరణించడంతో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బాణోత్ దేవుల నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, టెంపుల్ మాజీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, నాయకులు బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, జర్పుల ప్రసాద్, వాంకుడొత్ గాంధీ, మాజీ ఎంపీటీసీ లు భూక్య సోని జమ్లా, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లు గుగులోత్ పద్మ మంగ్య, ధరవత్ భద్రు, భూక్య రంగారావు, ఆదినారాయణ, ధరవత్ రాజు, గుగులోత్ భగవాన్ దాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము, వాంకుడొత్ కరణ్ సింగ్, బాణోత్ రూప్ల, ధరవత్ బద్దు లాల్, గుగులోత్ దంజి లాల్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుకల్లో పాల్గొన్న పోలంపల్లి మాజీ సర్పంచ్

కారేపల్లి ప్రభాతవార్త

సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ ఈశాల రాంబాబు మనవరాలు సహన్య అన్న ప్రసన్న వేడుకల్లో బుధవారం మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధారావత్ బద్రు నాయక్ ప చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పోలంపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదెం నాగార్జున వర్ష మోహన్ ధరావత్ ముని రామ్ ఆర్ఎం నాగేంద్రబాబు తల్లిదండ్రులు కోర్స సంజయ్ దంపతులు నాగేందర్ వినాయక తదితరులు పాల్గొన్నారు

## టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్రం ముందుంది



వైరా, జనవరి15,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు టిడిపి బోర్డు డైరెక్టర్ నున్నూరు నర్సిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నరసింహులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంల పార్టీ సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు విశేష కృషి చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, ప్రదీప్, సురేందర్, రామారావు, అయ్యప్ప మండల నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల ప్రయత్నం సఫలం ఆంధ్ర కు తరలిన

# తెలంగాణ పందెం రాయుళ్లు

### పోలీస్ చర్యలు బేస్...

సత్తుపల్లి ప్రభాత వా ర్త

సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు కావడం మూలంగా సంక్రాంతి పండుగ మూడు రోజులు కోడి పందాలు, పేకాట లాంటి కార్యకలాపాలకు నిర్వాకులు పెద్ద ఎత్తున ప్లాన్ చేసినప్పటికీ పోలీసులు వారి ప్రయత్నాలను చిత్తు చేయటంతో చివరకు పందెం రాయళ్ళు ఆంధ్రకు పరుగులు తీయటం తప్పలేదు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు మల్లు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఎక్కడ కోడిపందాలు పేకాట లాంటి చర్యలకు పాల్పడకుండా కట్టడి చేయాలని హుకుం జారీ చేయటంతో పోలీసులు నిఘా ముమ్మరం చేసి కట్టడి చేయడంతో సరిహద్దుల్లోని ఆంధ్ర ప్రాంతంలోకి పందెం రాయుళ్లు పరుగు తీశారు. పై మంత్రుల నియోజకవర్గాలు ఆంధ్ర సరిహద్దుల్లో ఉండటం మూలంగా ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశాలు మేరకు సంక్రాంతి పండక్కి ముందు నుండి పోలీసులు సరిహద్దు గ్రామాల్లోని ఆయా





ప్రదేశాలను తనిఖీలు చేసి పందెం రాయుళ్లు కత్తులు కట్టే వారిని ఆయా పోలీస్ స్టేషన్లకు పిలిపించి పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వటం వల్ల సత్తుపల్లి నియోజకవర్గంలోని సంక్రాంతి మూడు రోజులు కోడి పందాలు పేకాట లాంటి కార్యకలాపాలు కట్టడి చేయటంతో సరిహద్దు ఆంధ్రాలోని ఏలూరు ఎన్టీఆర్ జిల్లాల్లోని చింతంపల్లి రాఘవపురం చనుబండ కాకర్ల తిరువూరు తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతాలకు పందెం రాయుళ్లు పరుగులు తీశారు. కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు సీఐటీ కిరణ్ తన సిబ్బందితో మండలంలో గత మూడు ఏళ్ల క్రితం నిందితులుగా ఉన్న కోడి పందెం రాయుళ్లు కత్తులు తయారీదారులు పోలీసులు పిలిపించి పెద్ద ఎత్తున వారికి కౌన్సిలింగ్ ఇవ్వటంతో పోలీసుల ప్రయత్నాలు సఫలం అయిన వనుటలో అతిశయోక్తి లేదు. పైన తెలిపిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున షామియాయాలు చుట్టూ ఫెన్సింగ్లు చూసేవారికి నిర్వాకులు రాత్రులు కూడా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడంతో వేలాదిగా పందెం రాయుళ్ల వీక్షించటానికి తరలి వెళ్లారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన పందెం రాయుళ్ల జేబుల్లో లక్షలాది రూపాయలు ఆంధ్ర ప్రాంతం వారికి ముట్టజెప్పి ఇచ్చారు. పోలీసుల ముందస్తు చర్యల మూలంగా ఈ ప్రాంతంలో సంక్రాంతి మూడు రోజులు కోడి పందాలు పేకాట లు నివారించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పోలీసులు చర్యలు బేస్ అనిపించుకున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

### తుమ్మలను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

### - తుమ్మలను కలిసిన కొమ్మినేని, బుద్ధిసాగర్

తల్లాడ, జనవరి 15, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావును అంజనాపురం మాజీ ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్, గంగదేవిపాడు సొసైటి డైరెక్టర్ అనుమోలు బుద్దిసాగర్, తూము నరసింహారావు కలిశారు. ఈ సందర్భంగా



అంజనాపురం, తెలగారం, వెంగన్నపేట గ్రామాల్లో ఇళ్ళు మంజూరులో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### చిన్నారులకు ఆటలతో ఆత్మధైర్యం పెంచాలి..



కొణిజర్ల జనవరి 15 ప్రభాత వార్త :

చిన్నారులకు ఆటల ద్వారా ఆనందాన్ని ఆత్మధైర్యాన్ని పెంపొందించి ప్రోత్సహించాలని నిత్యం పిల్లలు మరియు యువత పెడమార్గాన్ని పట్టే విధంగా ఫోన్లతో పబ్జీ,ఫ్రీఫైర్,లాంటి ఆన్లైన్ గేమ్స్కి పరిమితం అవ్వుతున్నారని నిత్యం పుస్తకాల బరువులు మోస్తూ స్వతంత్రం లేకుండా చిన్నారులను ఇంట్లో బంధించి ఉంచకూడదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివా రెడ్డి అన్నారు. ఈ రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో గాలిపటాలు (పతంగుల) పంపిణీ కార్యక్రమం స్థానిక నర్సింహాస్వామి గుట్ట వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులకు పతంగులు పంపిణి చేసి పతంగులు ఎగరావేశారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ చిన్నారులలో మతసామ్రాస్యం, ఐక్యతభావం, తల్లితండ్రులకు మరియు గురువులకు మర్యాద ఇవ్వడం వచ్చే విధంగా తల్లితండ్రుల ప్రవర్తన ఉండాలని చిన్నారులలో విశ్వాసన్ని పెంపొందించాలని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జాలా నర్సింహారావు, ర్ర. రమణ, గి. వెంకటేశ్వర్లు, . ఉపేందర్, అల్లుడు దుర్గ, శోభ, రాణి, మాధవ్ తదితరులు పాల్గున్నారు..

### చెరువులో పడి కూలీ మృతి

మిర్యాలగూడ. జనవరి 15 ప్రభాతవార్త

ప్రమాదవాషత్తు చెరువులో పడి బైండ్ల గోవిందు(50) అనే రోడ్డు నిర్మాణ కూలీ మృతి చెందాడు. రూరల్ ఎస్సై లోకేష్ తెలిపిన ప్రకారం. గద్వాల్ జిల్లా మన్నాపురం గ్రామనికి చెందిన గోవిందు అనే వ్యక్తి రోడ్డు నిర్మాన పనులకు వచ్చి అలగడప టోల్ గేట్ సమీపంలో ఉంటున్నాడు. మద్యం మత్తులో ఆలాగడప చెరువు వద్దకు వెళ్లి దాన్లో పడి చనిపోయినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

### లబ్దిదారుల ఎంపికలో పంచాయితీ కార్యదర్శులే కీలకం



తల్లాడ, జనవరి 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికలో పంచాయితీ కార్యదర్శులే కీలకం అని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, తహశీల్దార్ ఏ. వనజ అన్నారు. బుధవారం స్థానిక రైతు వేదికలో పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, ఏఈఓల సమావేశంలో వారు మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికలో ఏ మాత్రం లోపాలు జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు లబ్దిదారుల జాబితాను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏపిఓ కోటయ్య, ఏపిఎం, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆటో బోల్తా

భువనగిరి జనవరి 15 ప్రభాతవార్త

భువనగిరి మండలం కునురు గ్రామ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఆత్మకూరుకు చెందిన కొండా శ్రీకాంత్ జీవనోపాధి నిమిత్తం గత కొద్ది సంవత్సరాలుగా హైదరాబాద్ లో ఆటో తోలుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. సంక్రాంతి పండగ సందర్భంగా సొంత ఊరైన ఆత్మకురికి కుటుంబ సభ్యులతో వచ్చాడు. తిరుగు ప్రయాణంలో భాగంగా బుధవారం వేకువజామున ఆత్మకూరు నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గమధ్యలో కునూరు సమీపంలో ఆటో పల్టీ కొట్టి డ్రైవర్ మృతిచెందగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

### కుర్నవల్లిలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



తల్లాడ, జనవరి 15, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ నేపథ్యంలో మహిళలు ముగ్గులు వేయడం ద్వారా మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శీలం ఫకీరమ్మ అన్నారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గుల ద్వారా మహిళలకు సృజనాత్మకత పెరుగుతుందని, మహిళలు వేసిన రంగవల్లులు సాంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు స్వరూప, ఐకెపి సిసి కొమ్మినేని సుభద్ర, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, దూళ్ళ జనార్ధన్, కట్టా దుర్గారావు, కట్టా నిర్మల, శీలం సిద్దారెడ్డి, కోటిరెడ్డి, వెంకట చలపతిరెడ్డి, సామ్రాట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుర్నవల్లిలో సంభాని జన్మదిన వేడుకలు

తల్లాడ, జనవరి 15, ప్రభాతవార్త

మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల పరిధిలోని కుర్నవల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలపతిరెడ్డి, రామిశేషిరెడ్డి, సామ్రాట్రెడ్డి, గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా అమలు చేయాలి





నేలకొండపల్లి, జనవరి 15 ప్రభాతవార్తః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్దిదారులను అధికారులు నిష్పక్షపాతంగా ఎంపిక చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతువేదిక నందు ప్రభుత్వ పథకాల అమలు విషయమై వివిద ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల లబ్దిదారుల ఎంపిక కోస ం అర్హత కలిగిన లబ్దిదారులను గుర్తించాలని ఆయన చెప్పారు. ఈ నెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని ఆయన చెప్పారు. అలాగే, ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలన్నారు. అధికారులు సర్వేను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంఇవో బి.చలపతిరావు, మండల ఏవో రాధ, ఆరైలు అల్లం రవికుమార్, ఏఈవోలు, ఐకేపి సిసిసిలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో వైభవంగా సంక్రాంతి వేడుకలు

***కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త :***





కామేపల్లి మండలంలో సంక్రాంతి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో,ఆనందోత్స వాలతో జరుపుకున్నారు.నూతన సంవత్స రంలో ప్రప్రథమంగా సంక్రాంతి పర్వదినం రావడంతో కోలాహలంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది.పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున నిద్రలేచి తలంటు స్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు తమ ఇంటిముందు రంగురంగులతో కూడిన రంగవల్లులు వేసి అందంగా అలంకరించి పండుగ శోభను సంతరింపజేశారు.ఇక చిన్నారులు గాలిపటాలను ఆకాశంలోకి ఎగురవేసి ఆనందాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు గత ఏడాదికంటే ఈ ఏడాది ఘనంగా జరుపుకోవడం జరిగింది.ధరల పెరుగుదల ఉన్నప్పటకి దాని ప్రభావం పండుగపై అంతగా పడలేదు.ఆలయాలలో పూజలు నిర్వహించారు.పింజరమడుగులో గుజ్జర్లపూడి భాను జ్ఞాపకార్థం,మద్దులపల్లిలో డివైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో సాతానిగూడెంలో బాదావత్ బాబు ఆధ్వర్యంలో పోటీలను నిర్వహి ంచారు.విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,రైతుసంఘం నాయకులు వింజం నాగభూషణం,సిపిఎంజిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాదావత్ శ్రీను,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, గుగులోత్ భాషా, కిన్నెర రామచంద్రయ్య, డేగల రాంబాబు,అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి సతీష్,ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,రాజకీయ పక్షాల శ్రేణులు,డివైఎఫ్ఐ, మహిళా సంఘం,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పండితాపురం ఘనంగా సంక్రాంతి సంబురాలు

***కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:***



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబురాలు ఆనందోత్సా హాలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు జిల్లాలోని మంత్రుల నాయకత్వలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.నిరుపేదలకు రూ.5లక్షలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు రూ.6వేలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6గ్యారంటీ పథకాలు అమలవుతున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య, రాయల నాగశంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి, బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ, రైతు సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో పోటీలు

## విజేతలకు బహుమతులు ప్రధానం

***కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:***



కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి, పెంజరమడుగు గ్రామాల్లో డివైఎఫ్ఐ, రైతు సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కబడ్డీ, ముగ్గులు, పాటలు, క్రికెట్, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.వారి ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయక్, వైరా మాజీ ఎంపీపీ సమత, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, శాఖ కార్యదర్శి అడపా ఉపేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఇంజం నాగభూషణం, పెంజరమడుగు శాఖ కార్యదర్శి కిన్నెర రామచంద్రయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దేగల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు గుండా వెంకటరెడ్డి, అడప రామనాథం, మేడ నాగేశ్వరరావు, దుగ్గి నాగేంద్రబాబు, అంగడాల సైదులు, ఐద్వా మండల నాయకులు ఆరెం లక్ష్మీ, కిన్నెర ఉపేంద్ర, అనంతుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మంత్రి పొంగులేటి చొరవతో చౌటపల్లికి సాగునీరు



***కూసుమంచి, జనవరి 15 (ప్రభాతవార్త) :***

చౌటపల్లి గ్రామపరిసర ప్రాంతాలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ బీడు భూములకు సాగునీరు అందించాలని సంకల్పంతో పాలేరు చెరువునుంచి బచ్చోడు వరకు పైప్‌లైన్ వేసి నీళ్లు అందించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన వరదలకు లిఫ్ట్‌కు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, సామాన్లు మునిగిపోవడం, కొన్ని దొంగలు ఎత్తుకెళ్లగా చౌటపల్లి, బోడియాతండా, పురియాతండా గ్రామాలకు సాగునీరు అందడంలేదు. ఇదే విషయాన్ని ఇటీవల రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి తెలపగా వెంటనే స్పందించిన ఆయన తుంబూరి దయాకర్‌రెడ్డికి వివరించి రైతులకు వెంటనే సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో అధికారులు ఆవిధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో రైతులకు సంక్రాంతి కానుకగా లిఫ్ట్ నుంచి మంగళవారం విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు నీళ్లలేక ఇబ్బందులు పడ్డామని, ఇక తమ బాధలు తప్పాయని వారు మంత్రికి, తుంబూరికి, అధికారులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. హర్షం వ్యక్తంచేసిన వారిలో కొవ్వూరి పెద్దవెంకట్‌రెడ్డి, కందల రవి, బోడవీరునాయక్, మక్కా రామకృష్ణ, గండు రామన్న, తుర్కా వెంకన్న, గుర్రాల నాగన్న, వెంకన్న, గుమ్మడెల్లి రాజు, మల్లయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి పరామర్శ



***కూసుమంచి, జనవరి 15 (ప్రభాతవార్త) :***

కూసుమంచిలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారుపల్లి కాంతారావును జిల్లా నాయకులు మహ్మద్ హాఫీసుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం పరామర్శించారు.ఆరోగ్యక్షేమాలు అడిగి తీసుకోవాల్సి న జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్, మంకెన వాసు, భూక్యా సురేష్‌నాయక్, చిలకబత్తిని రామారావు, మీరాభాయ్, కళ్లెం శేషిరెడ్డి, సైదా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలలో లబ్ధిదారులు ఎంపిక

***కామేపల్లి, జనవరి 15 ప్రభాతవార్త:***

ఈ నెల 26వ,తేదీ నుండి ప్రారంభం కానున్న రైతు భరోసా ,కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై గ్రామాలలో క్షేత్రస్దాయిలో అధికారులు ఈ నెల 16నుండి 20వరకు పర్యటిస్తారని మండల కాంగ్రెస్ నాయకులు, నల్లమోతు బుధవారం తెలిపారు షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహిస్తారని ప్రజలందరూ తమ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.గ్రామ పార్టీ నాయకులు, మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిదు లు, కార్యకర్తలందరూ కలిసి గ్రామ సభలలో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలన్నారు.

# కబ్జాలో స్మశాన స్థలం

**12 ఏళ్ల నాటి సర్వే చేసిన రికార్డులు ఏమయ్యాయి?**
**నాడు గుర్తించిన ఆక్రమణల పై ఇప్పుడైనా చర్యలు ఉంటాయా?**
**కండువా కప్పుకుంటే కబ్జా మళ్లీ కనుమరుగేనా**
**ప్రభుత్వ స్థలాల గుర్తింపుపై ప్రజల్లో సందేహాలు**



మధిర ప్రభాతవార్త

మధిర పట్టణంలో గడిచిన రెండున్నర దశాబ్దాలుగా అన్యాక్రాంతమై అధికారుల నిర్లిప్తతో కొనసాగుతున్న హిందూ స్మశాన వాటిక స్థలం తిరిగి యధా స్థితిగా ఉంటుందా లేదా అనేది ప్రజల్లో వ్యక్తం అవుతున్న సందేహం. 424 సర్వేనెంబర్ లో ఉన్న పది ఎకరాల 20 గుంటల స్థలం పై ప్రభుత్వాలు మారినప్పుడల్లా కబ్జా అంశం వెలుగులోకి రావడం ఈ సందిగ్ధతకు కారణం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు దేవాదాయ భూములు ఇతర నాళాలు సర్వేకు ఆదేశాలు ఇవ్వడం తో మరోమారు మధిర హిందూ స్మశాన వాటిక స్థలం, దాని సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలం, మృత్యుంజయ స్వామి ఆలయ స్థలం సర్వేకు రంగం సిద్ధమైంది. కబ్జాదారులు అధికార పార్టీ గొడుగు కిందకు చేరి సర్వేను బుట్ట దాఖలు చేస్తున్న క్రమంలో మరో మారు ఇదే జరగనున్నదా అన్న సందేహాలు ప్రజల నుండి వెల్లడవుతున్నాయి...

1950కు పూర్వం నుండి ఉనికిలో ఉన్న మధిర పట్టణం లో ఆనాడు ఈ ప్రాంత రైతాంగం దూర దృష్టితో మానవత్వ దృక్పథంతో సుమారు 10.20 ఎకరాల స్థలాన్ని హిందూ స్మశాన వాటిక కింద దానం చేశారు. ఇదే క్రమంలో వైరా నది సమీపంలో ఉన్న శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయానికి కూడా12 ఎకరాలు స్థలాన్ని దాతలు దానంగా ఇచ్చారు. కాలక్రమేనా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పట్టణం అభివృద్ధి చెందడం ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా స్థానికం గా ఉన్న కొంతమంది ఈ భూము లను ఆక్రమించుకోగా, మరికొందరు అన్యాక్రాంతం చేసేందుకు చొరవలు జరిగిపోయాయి. దీంతో ఈ ప్రాంతంలో బడా భవనాలు గృహ నిర్మాణాలు వెలిశాయి.



### 201516లో భూ సర్వే, హద్దుల నిర్ణయం:

ఆక్రమణలు అన్యాక్రాంత పరిస్థితుల నేపథ్యం లో 200206 మధ్యకాలంలో నేటి సర్పంచ్గా ఉన్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ భూము లను పై ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోవడం ఆ తర్వాత201516లో ఆనాటి మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి ఆదేశాలతో మున్సి పల్ యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం సంయుక్తంగా జిల్లా సర్వే అధికారి నేతృత్వంలో స్మశాన వాటిక స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దు లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలాన్ని మినహాయించి స్మశాన స్థలాన్ని పలు వురు ఆక్రమించి స్కూల్ బిల్డింగ్, ఇతర భవనా లను నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు జరిగిన ప్రాంతాలను గుర్తించి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. కానీ కబ్జా జరిగిన స్థలాన్ని స్వాధీనం చేసుకున్న చర్యలు మృగ్యం గా మారాయి.

### స్మశాన స్థలంతో పాటు ప్రభుత్వ స్థలంపై సర్వే చేయాలి

మధిర హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు దానికి అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ స్థలము నాలా డ్రైనేజీ కాలువ తో పాటు శివాలయానికి సంబంధించి 12 ఎకరాల స్థలాన్ని అధికారులు సర్వే చేసి గుర్తించవలసిన అవసరం ఉంది. అలాగే స్మశాన స్థలం, శివాలయం స్థలం దాతలు ఇచ్చిన భూములు కాగా, ప్రభుత్వానికి సంబంధించి మరో నాలుగు ఎకరాల స్థలం కబ్జాలో ఉన్నట్లు గతంలో గుర్తించారు. ఈ స్థలాన్ని ప్రాథమికంగా అధికారులు వెలుగులోకి తీసుకురావాలని కూడా ప్రజలు కోరుతున్నారు.


### ఇప్పటికైనా స్వాధీనం అయ్యేనా..:

ప్రభుత్వం ఆదేశించిన మేరకు హిందూ స్మశాన వాటిక అన్యాక్రాంతం పై స్థానిక నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజలు చేసిన విన్నపాలు, ఫిర్యాదుల నేపథ్య ంలో తిరిగి సర్వే చేసేందుకు సిద్ధమవుతున్న అధికార యంత్రాంగం ఈ భూమిని స్వాధీనం చేసుకుంటుందా ఈ భూమిలో వెలసిన కట్టడాలను ఆక్రమణలను తొలగిస్తుందా అనేది ప్రశ్నార్థకంగానే మారనుందన్న సందేహాలు వెల్లడవుతున్నాయి. ఇందుకు కారణం రాజకీయ అధికార హోదా గొడుగుముసుగులోకి వచ్చి ఆక్రమణలను సక్రమం చేసుకునేందుకు ఇప్పటి వరకు ఆక్రమణదారులు చేసిన ప్రయత్నాలు తిరిగి ప్రయత్నిస్తారన్న సందేహాలు ప్రజల్లో వెల్లడవుతున్నాయి.

మధిర పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములు నాళాలు ఆక్రమణల్లో ఉండగా, ఇదే క్రమంలో చెరువుల శిఖం భూములు, ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో భూములు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న బడా వ్యక్తుల కబ్జాల్లో ఉండడం గమనార్హం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో ప్రభుత్వ భూముల సర్వే, తదనంతరం గుర్తించిన కబ్జాలపై ఏ మేరకు చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిందే.

# సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, జనవరి 15, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమ లుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండా లన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందా ల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించా లన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయ న్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నా రు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాల న్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాల న్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చిత ంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవ త్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదా రులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవ త్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పను లు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్లో భూమి వుండకూడ దన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుంద న్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాయదారి 'మాంజా'..

**- అందరినీ గాయాలపాలవుతున్న వాహనదారులు**

**- ఎన్ని సంఘటనలు జరిగినా అధికారుల తీరు మారదా.?**


**- మాంజా తగిలి పలువురికి గాయాలు**

కొత్తగూడెం టౌన్, జనవరి 15 - ప్రభాతవార్త:



చైనా మాంజానా.. మజాకానా... అంటూ అందరినీ హడలెత్తిస్తోంది... పతంగుల సరదా ప్రాణాల మీదకు తీసుకొస్తోంది... గాలిపటాలు ఎగురవేసే దారాలు ఇప్పుడు ప్రాణసంకటంగా మారుతున్నాయి. ప్రభుత్వం నిషేదించిన చైనా మాంజాను వ్యాపారస్తులు గుట్టు చప్పుడు కాకుండా విక్రయించడంతో ఇప్పుడు వాహనదారులు, పాదచారులతో పాటు ఎగురవేసే వారికి కూడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు సుమారు పది మంది వరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. వరుస సంఘటనలతో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం నాడు కొత్తగూడెం విద్యానగర్ కాలనీ బైపాస్‌రోడ్డులో బైక్‌పై వెళ్తున్న వారికి పతంగి మాంజ తగిలింది. దీంతో బైక్‌పై వెళ్తున్న పాల్వంచకు చెందిన భూక్యా నవీన్, సుప్రజా దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. అదే విధంగా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మైదానం చిల్డ్రన్స్ పార్కు మధ్య ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడి కాలికి చైనా మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఇది గమనించిన స్థానికులు క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స అందించి ఆస్పత్రికి తరలించారు. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా కానీ వ్యాపారస్తుల తీరు మాత్రం మారడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చైనా మాంజా విక్రయాలను పూర్తిగా నిషేదించాలని ప్రజలు కోరుతున్నారు.






సబ్‌ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364